# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 29 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 56/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఎక్కువ కాలం వాడకుండా వదిలేస్తే బంగారం తుప్పు పట్టిపోతుందా..

## మనమంతా కృషి చేస్తే త్వరలోనే

# అగ్రస్థానానికి భారత్

- ఇప్పుడు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది
- భవిష్యత్ అంతా భారతీయులదే..
- మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాల్లో నంబర్ వన్‌గా ఉంది
- ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోంది
- ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుంది
- ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతమవుతున్నాయి
- ఈ ఐఐటీలో సుమారు 35-40 శాతం తెలుగు విద్యార్థులే ఉన్నారు
- ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు
- ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేశాయి
- 1991లో తీసుకొచ్చిన సంస్కరణలు ఎంపిక కాదు.. తప్పనిసరి
- భారత్ కూడా సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టింది
- బ్రిటిష్‌వారు మన దేశం నుంచి అంతా తీసుకెళ్లారు..
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



చెన్నై: ఇప్పుడు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భవిష్యత్ అంతా భారతీయుల దేనని చెప్పారు. మద్రాస్ ఐఐటీలో నిర్వహించిన 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాల్లో నంబర్ వన్‌గా ఉంది. ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోంది. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుంది. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం

..2వ పేజీలో

## ప్రభుత్వ ఉద్యోగులకు....

# గుడ్‌న్యూస్..!!

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. కేబినెట్ భేటీలో కేంద్ర ఉద్యోగులకు శుభవార్త అందించింది. కరవు భత్యం 2 శాతం పెంచేందుకు ఆమోదం తెలిపింది. మార్చి నెలలో ప్రభుత్వం కరువు భత్యం పెంపును ప్రకటించింది. దీంతో 53% నుండి 55%కి పెంచూ నిర్ణయం తీసుకుంది.

**2 శాతం డీప పెంచుతూ కేంద్ర సర్కార్ నిర్ణయం!**



- కేబినెట్ భేటీలో కేంద్ర ఉద్యోగులకు శుభవార్త అందించింది
- కరవు భత్యం 2 శాతం పెంచేందుకు ఆమోదం తెలిపింది
- మార్చి నెలలో ప్రభుత్వం కరువు భత్యం పెంపును ప్రకటించింది
- దీంతో 53% నుండి 55%కి పెంచూ నిర్ణయం తీసుకుంది
- ఉద్యోగులు, పెన్షనర్లపై ద్రవ్యోల్బణ భారాన్ని తగ్గించడమే కేంద్ర సర్కార్ లక్ష్యం
- ద్రవ్యోల్బణ రేటు ఆధారంగా ప్రభుత్వం దీనిని సంవత్సరానికి రెండుసార్లు మారుస్తుంది

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. కేబినెట్ భేటీలో కేంద్ర ఉద్యోగులకు శుభవార్త అందించింది. కరవు భత్యం 2 శాతం పెంచేందుకు ఆమోదం తెలిపింది. మార్చి నెలలో ప్రభుత్వం కరువు భత్యం పెంపును ప్రకటించింది. దీంతో 53% నుండి 55%కి పెంచూ నిర్ణయం తీసుకుంది. అయితే, గత 78 నెలల్లో కేంద్ర ఉద్యోగులకు కరువు భత్యంలో ఇది అత్యధిక పెరుగుదల అవుతుంది. కాగా ఉద్యోగులకు డీఏను రెండు నెలల బకాయిలను కలిపి మార్చి నెల జీతంతో పాటు ఇస్తారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుత ద్రవ్యోల్బణ రేటు, వారి మూల వేతనం ఆధారంగా కరవు భత్యం చెల్లిస్తారు. అయితే పెన్షనర్లకు కరవు ఉపశమనం లభిస్తుంది. ఉద్యోగులు, పెన్షనర్లపై ద్రవ్యోల్బణ భారాన్ని తగ్గించడమే కేంద్ర సర్కార్ లక్ష్యం. ద్రవ్యోల్బణ రేటు ఆధారంగా ప్రభుత్వం దీనిని సంవత్సరానికి రెండుసార్లు మారుస్తుంది. కొత్త కరవు భత్యం రేట్లు జనవరి నుండి జూన్ అర్ధ సంవత్సరానికి, తరువాత జూలై నుండి డిసెంబర్ అర్ధ సంవత్సరానికి వర్తిస్తాయి. ప్రభుత్వం ప్రకటించిన కరువు భత్యం ప్రయోజనం ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ రంగ సంస్థలలో అంటే ప్రభుత్వ సంస్థలలో పనిచేసే వారికి మాత్రమే అందుబాటులో ఉంటుంది. ప్రైవేట్ రంగంలో పనిచేసే వారికి దీనివల్ల ఎటువంటి ప్రయోజనం లభించదు. ఈసారి ప్రభుత్వం డీఏను 2% పెంచింది. ఈ పెంపు తర్వాత, ప్రభుత్వ ఉద్యోగుల కరువు భత్యం 53% నుండి 55%కి పెరిగింది. జూలై-డిసెంబర్ 2024 సంవత్సరానికి ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ డేటా ఆధారంగా

..2వ పేజీలో

## రేవంత్ సర్కార్ సంచలన

# నిర్ణయం..!!

**రాష్ట్రవ్యాప్తంగా 6,729 మంది ఉద్యోగుల తొలగింపు!**

**రేవంత్ సర్కార్ నిర్ణయంతో ఓవైపు నిరుద్యోగులకు గ్రూప్1 నుంచి గ్రూప్4 వరకు ఉద్యోగ అవకాశాలు**

- మరోవైపు సీనియర్ ఉద్యోగులకు ప్రమోషన్లు దక్కనున్నాయి
- తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి
- ఈ ఉత్తర్వుల ప్రభావం అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్ అధికారుల వరకు ఉండనుంది
- ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు
- మార్చి నెలాఖరుకల్లా తొలగింపు ప్రక్రియ పూర్తి కావాలి
- నీటిపారుదల శాఖలో ఇప్పటికే 200 మందికి పైగా ఉద్యోగుల తొలగింపు జరిగింది
- కాంట్రాక్టుపై కొనసాగుతున్న కారణంగా పదోన్నతులు ఆలస్యమయ్యాయి
- ఉద్యోగ సంఘాల నుంచి అభిప్రాయం వ్యక్తమవుతోంది
- తాజా ఉత్తర్వులతో ఉద్యోగులకు పదోన్నతుల అవకాశాలు విస్తరించనున్నాయి

2

తెలంగాణలో అటెండర్ నుంచి ఐఏఎస్‌ల వరకు 6,729 మంది ఉద్యోగులను తొలగిస్తూ రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. పదవీ విరమణ అనంతరం కాంట్రాక్టుపై కొనసాగుతున్న ఉద్యోగులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రేవంత్ సర్కార్ నిర్ణయంతో ఓవైపు నిరుద్యోగులకు గ్రూప్1 నుంచి గ్రూప్4 వరకు ఉద్యోగ అవకాశాలు రానుండగా.. మరోవైపు సీనియర్ ఉద్యోగులకు ప్రమోషన్లు దక్కనున్నాయి.



తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. పదవీ విరమణ అనంతరం కాంట్రాక్టుపై కొనసాగుతున్న



### రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన

## కాకినాడ జిల్లా రిజిస్ట్రార్

**కాకినాడ:** రూ.లక్ష లంచం తీసుకుంటూ కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావు, అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి ఏసీబీ అధికారులకు చిక్కారు. రిజిస్ట్రేషన్ చేసేందుకు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. స్పష్టమైన సమాచారంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు నిర్వహించి.. నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ కిశోర్‌బాబు వెల్లడించిన వివరాల ప్రకారం.. తునికి చెందిన ఆర్. రమేశ్‌బాబు తన భార్య పేరిట ఉన్న సమత గ్యాస్ ఏజెన్సీని కొన్ని కారణాల వల్ల తన పేరు మీదకు మార్చాలని జిల్లా రిజిస్ట్రార్‌ను ఆశ్రయించారు. అందుకు ఆయన రూ.లక్ష డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. లంచం తీసుకుం టుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆనందరావు నుంచి రూ. లక్ష, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి నుంచి రూ.25వేలు, అనధికారికంగా ఉన్న మరో రూ.80వేల నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మధ్యవర్తిగా వ్యవహరించిన డాక్యుమెంట్ రైటర్ వెలుగుల జగదీశ్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు.

## 11 ఏళ్ల టెక్ పిడుగు అఖిల్‌ను అభినందించిన మంత్రి లోకేశ్

పూర్తి వివరాలు 2వ పేజీలో

## జీడీపీ అంకెలు కాదు..

# ఫలితాలు కనిపిస్తున్నాయి


**నేడు ప్రపంచం దృష్టి భారతదేశం వైపు ఉంది..అది మన దేశానికి సంబంధించిన గొప్ప విషయం**

**ప్రపంచంలో ఏ దేశానికి వెళ్ళినా, అక్కడి ప్రజలు భారతదేశం గురించి ఆసక్తిగా ఉన్నారు**

భారతదేశం ప్రపంచంలోని ఏకైక ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మారింది. గత 10 సంవత్సరాలలో మన వృద్ధి రేటు (జిడిపి) రెట్టింపు అయింది. గత దశాబ్దంలో భారతదేశం తన ఆర్థిక వ్యవస్థకు 2 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టీవీ9 నెట్‌వర్క్ మెగా ఈవెంట్ 'వాట్ ఇండియా థింక్స్ టుడే'లో అన్నారు.

### వారికి భారతదేశం గురించి ఆసక్తి ఉంది

- గత పదకొండు సంవత్సరాల్లో దేశ పురోగతిని వివరించారు
- ఒకప్పుడు భారత్ ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉందో పోల్చిచూపారు
- 70 సంవత్సరాలలో దేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉంది
- గత ఏడు, ఎనిమిది సంవత్సరాలలో ఇది ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ
- ఇప్పుడు అంతర్జాతీయ ద్రవ్య నిధి నుండి కొత్త గణాంకాలు వెలుగులోకి వచ్చాయి
- భారతదేశం ప్రపంచంలోని ఏకైక ముఖ్యమైన ఆర్థిక వ్యవస్థగా మారింది
- ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో యువత మన దేశంలోనే ఉంది
- ఇందులో భారత్ విదేశాంగ విధాన మంత్రంగా మారిందన్నారు
- ఒకప్పుడు, భారతదేశ విధానం అందరి నుండి సమాన దూరం పాటించారు
- అందరితో కలిసి జీవించడమే నేటి భారతదేశం విధానం
- నేడు ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తోంది : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



నేడు ప్రపంచం దృష్టి భారతదేశం వైపు ఉందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అది మన దేశానికి సంబంధించిన గొప్ప విషయం అన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్ళినా, అక్కడి ప్రజలు భారతదేశం గురించి ఆసక్తిగా ఉన్నారు. వారికి భారత దేశం గురించి ఆసక్తి ఉందన్నారు మోదీ. మెగా ఈవెంట్ 'వాట్ ఇండియా థింక్స్ టుడే' శుక్రవారం (మార్చి 28) న్యూఢిల్లీలోని భారత మండపంలో ప్రారంభమైంది. రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ సమావేశానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. గత పదకొండు సంవత్సరాల్లో

..2వ పేజీలో

# జీడీపీ అంకెలు కాదు.. ఫలితాలు కనిపిస్తున్నాయి

**(మొదటిపేజి తరువాయి)** దేశ పురోగతిని వివరించారు. గత కొన్ని సంవత్సరాలలో భారతదేశం సాధించిన అద్భుతమైన విజయాలను ఆయన ప్రస్తావించారు. టీవీ నైన్ చేపట్టిన వాట్ ఇండియా థింక్స్ టుడే కార్యక్రమం చాలా వినూత్నమని ప్రధాని మోదీ కొనియాడారు. రోటిన్‌కు భిన్నంగా నిర్వహించిన ఇలాంటి కార్యక్రమాన్ని ముందు ముందు మిగిలిన మీడియా సంస్థలు అనుసరించాల్సిందేనని అన్నారు. ఒకప్పుడు మీడియా సంస్థలు నిర్వహించే సదస్సులు స్టార్ హోటల్స్‌లో జరిగేవని గుర్తు చేశారు. వాట్ ఇండియా థింక్స్ టుడే శిఖరాగ్ర సదస్సులో దాదాపు 32 నిమిషాలు ప్రసంగించిన మోదీ అనేక సమకాలీన అంశాలతో పాటు దేశ, విదేశీ వ్యవహారాలపై మాట్లాడారు. ప్రపంచానికి భారత్ ఏం చేయగలదో టీవీ నైన్ వేదికగా విస్పష్ట సందేశాన్ని ఇచ్చారు. ఒకప్పుడు భారత్ ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉందో పోల్చిచూపారు. గత పదకొండు సంవత్సరాలలో భారతదేశం సాధించిన పురోగతి గురించి నరేంద్ర మోదీ వివరించారు. 70 సంవత్సరాలలో దేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉందని అన్నారు. గత ఏడు, ఎనిమిది సంవత్సరాలలో ఇది ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది. ఇప్పుడు అంతర్జాతీయ ద్రవ్య నిధి నుండి కొత్త గణాంకాలు వెలుగులోకి వచ్చాయి. దీని ప్రకారం,



భారతదేశం ప్రపంచంలోని ఏకైక ముఖ్యమైన ఆర్థిక వ్యవస్థగా మారింది. గత 10 సంవత్సరాలలో మన వృద్ధి రేటు (జిడిపి) రెట్టింపు అయింది. గత దశాబ్దంలో భారతదేశం తన ఆర్థిక వ్యవస్థకు 2 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని ప్రధాని మోదీ అన్నారు. వృద్ధి రేట్లు పెంచడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి నరేంద్ర మోదీ వివరించారు "జిడిపిని రెట్టింపు చేయడం అంటే సంఖ్యలను మార్చడం మాత్రమే కాదు" అని అన్నారు. ఇందుకు సంబంధించి ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. 250 మిలియన్ల మంది పేదరికం నుండి బయటపడ్డారు. ఈ 250 మిలియన్ల మంది కొత్త మధ్యతరగతిలో భాగమయ్యారు. ఈ కొత్త మధ్యతరగతి కుటుంబాలు కొత్త జీవితాన్ని ప్రారంభిస్తోంది. కొత్త కలలను మోసుకెళ్తున్నారు. ఇది మన ఆర్థిక వ్యవస్థకు ఒక ముఖ్యమైన సహకారాన్ని అందిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో యువత మన దేశంలోనే ఉంది. ఈ యువత నైపుణ్యం సాధిస్తున్నారు. ఆవిష్కరణలను వేగవంతం చేస్తున్నారు. ఇందులో భారత్ విదేశాంగ విధాన మంత్రంగా మారిందన్నారు. ఒకప్పుడు, భారతదేశ విధానం అందరి నుండి సమాన దూరం పాటించారు. అందరితో కలిసి జీవించడమే నేటి భారతదేశం విధానం. అందరినీ మనతో తీసుకెళ్దాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు నేడు భారతదేశం అభిప్రాయానికి, భారత ఆవిష్కరణలకు, భారతదేశ ప్రయత్నాలకు ప్రాముఖ్యత ఇస్తున్నాయన్నారు ప్రధాని మోదీ. అలా ఇంతకు ముందు ఎప్పుడూ జరగలేదు. "నేడు ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తోంది" అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'వాట్ ఇండియా థింక్స్ టుడే' కార్యక్రమంలో అన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** ఈ పెరుగుదల జరిగింది. ఒక ఉద్యోగి మూల జీతం రూ. 18 వేలు అయితే, 2 శాతం పెరిగిన తర్వాత, అతనికి ప్రతి నెలా రూ. 360 అదనంగా లభిస్తుంది. ఈ విధంగా, ఒక సంవత్సరంలో రూ. 4,320 అదనపు ఆదాయం ఉంటుంది. మరోవైపు, ఒక పెన్షనర్ ప్రాథమిక పెన్షన్ రూ. 9,000 అయితే, 2 శాతం పెరుగుదలతో, అతను ప్రతి నెలా రూ. 180 అదనంగా పొందుతారు. అంటే అతనికి ఒక సంవత్సరంలో పెన్షన్‌లో రూ.2,160 ప్రయోజనం లభిస్తుంది.

**డీఏ అంటే ఏమిటి?...** ప్రభుత్వ ఉద్యోగులకు పెరుగుతున్న ద్రవ్యోల్బణం ప్రకారం వారి మూల వేతనాన్ని సర్దుబాటు చేసుకోవడానికి ఇచ్చే మొత్తాన్ని డియర్‌నెస్ అలవెన్స్ అంటారు. ప్రతి 10 సంవత్సరాల తర్వాత వేతన సంఘంలో ప్రాథమిక వేతనం నిర్ణయించడం జరుగుతుంది. అయితే డీఏ ఉద్యోగుల జీతంలో కాలానుగుణ పెరుగుదలను నిర్ధారిస్తుంది.

### మనమంతా కృషి చేస్తే త్వరలోనే

## అగ్రస్థానానికి భారత్

విజయవంతమవుతున్నాయి. ఈ ఐఐటీలో సుమారు 35-40 శాతం తెలుగు విద్యార్థులే ఉన్నారు. ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు. ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేశాయి. 1991లో తీసుకొచ్చిన సంస్కరణలు ఎంపిక కాదు.. తప్పనిసరి. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయింది. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించింది. ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆ దేశం ఎదిగింది. భారత్ కూడా సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టింది. బ్రిటిష్‌వారు మన దేశం నుంచి అంతా తీసుకెళ్లారు.. ఒక్క ఇంగ్లీష్‌ను మనకు వదిలేశారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యం ఉండేది. ఆర్థిక సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌ను మొదట కలుస్తానని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సంబంధం లేదని చెప్పారు. ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నా. 45 నిమిషాలు మాట్లాడారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థ నెలకొల్పాలని కోరాను. ఇప్పుడు అదే సంస్థకు సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారు. కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉంటోంది. 2014లో మనది పదో ఆర్థిక వ్యవస్థ.. ఇప్పుడు ఐదో స్థానానికి చేరింది. భారత్‌కు ఉన్న గొప్పవరం జనాభా.. డెమోగ్రాఫిక్ డివిడెండ్. మనమంతా కృషి చేస్తే త్వరలోనే ప్రపంచంలో భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుంది. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటున్నాయి. మన దేశానికి మరో 40 ఏళ్ల వరకూ ఆ సమస్య లేదు" అని చంద్రబాబు అన్నారు. మరోవైపు సీఎం చంద్రబాబుకు మద్రాస్ ఐఐటీ విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో ఆయన ప్రస్తావన వచ్చినప్పుడల్లా కేరింతలు, చప్పట్లతో ప్రాంగణం మార్మోగింది.

## 11 ఏళ్ల టెక్ పిడుగు అఖిల్‌ను అభినందించిన మంత్రి లోకేశ్

**ఉండవల్లి:** యూకేలో విద్యను అభ్యసిస్తున్న అఖిల్.. చిన్న వయసు నుంచే టెక్నాలజీ రంగంలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్నాడు. మైక్రోసాఫ్ట్ ధ్రువీకరించిన అజ్యూర్, డేటా



సెక్యూరిటీతోపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫౌండేషన్ కోర్సుల్లో సర్టిఫికెట్లు పొందాడు. యూకే నిర్వహించిన పలు టెక్ సమిట్‌లలో పాల్గొన్నాడు. అమరావతిలో జరగనున్న సమాచార, సాంకేతికాభివృద్ధిలో భాగస్వామి అయ్యేందుకు అఖిల్ ఆసక్తి చూపించడంతో గతంలో మంత్రి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అఖిల్‌ను కలిశారు. టెక్నాలజీలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్న ఆ చిన్నారిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.

### విద్యుత్ శాఖ ఏఈకి వైకాపా ఎమ్మెల్సీ

## దువ్వాడ బెదిరింపులు



**టెక్కలి:** శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో విద్యుత్ శాఖ ఏఈగా పని చేస్తున్న మురళీకృష్ణను వైకాపా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఫోన్ చేసి బెదిరించారు. తన ఇంటికి విద్యుత్ కనెక్షన్ తొలగించడంపై ఆగ్రహించిన ఆయన.. టెక్కలి నుంచి పారిపోయేలా చేస్తానని ఏఈని హెచ్చరించారు. "ఒక ఎమ్మెల్సీ ఇంటికి వచ్చి విద్యుత్ కట్ చేయడానికి నీకు ఎంత ధైర్యం. ఎవరితో పెట్టుకుంటున్నావ్. కోర్టుకు లాగుతాను. నరకం చూపిస్తాను. టెక్కలి నుంచి పారిపోయేటట్లు చేస్తాను. ఎలా ఉద్యోగం చేస్తావో చూస్తాను" అని దువ్వాడ బెదిరించినట్లు సమాచారం. మరోవైపు దువ్వాడ ఇంటికి రూ.56 వేల విద్యుత్ బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

# రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం..!!

**(మొదటిపేజి తరువాయి)** 6,729 మంది ఉద్యోగులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఉత్తర్వుల ప్రభావం అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్ అధికారుల వరకు ఉండనుంది. ముఖ్యంగా మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు, కన్సల్టెంట్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ట్రాన్స్కో, జెన్‌కో డైరెక్టర్లు ఈ జాబితాలో ఉన్నారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి నెలాఖరుకల్లా తొలగింపు ప్రక్రియ పూర్తి కావాలని.. అవసరమైతే కొత్త నోటిఫికేషన్ జారీ చేసి మళ్లీ నియామకాల అవకాశాన్ని పరిశీలించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులలో పేర్కొంది. ఈ ఉత్తర్వులు అందిన వెంటనే మున్సిపల్ శాఖ 177 మంది ఉద్యోగులను వెంటనే తొలగించింది. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హైదరాబాద్ వాటర్ వర్క్స్, మెట్రో రైల్, రెరా, మెప్మా, కుడా, వైటీడీఏ విభాగాలలోని ఉద్యోగులను కూడా తొలగించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు వంటి అనేక స్థాయిల్లో ఉన్న ఉద్యోగులపై ప్రభావం చూపనుంది. తెలంగాణ ప్రభుత్వం ఇతర శాఖల్లో కూడా తొలగింపుల చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి. విద్యుత్ శాఖలో మరికొందరు డైరెక్టర్లను తొలగించే అవకాశం ఉంది. నీటిపారుదల శాఖలో ఇప్పటికే 200 మందికి పైగా ఉద్యోగుల తొలగింపు జరిగింది. పోలీసు శాఖలో ఫోన్



ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి రావడంతో గతంలోనే తొలగింపులు జరిగాయి. రెవెన్యూ, దేవదాయ, ఆర్‌అండ్‌బీ, విద్యాశాఖ, బీసీ సంక్షేమం, రవాణా, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు వంటి కీలక విభాగాల్లో మరిన్ని మార్పులు ఉండవచ్చు. ప్రభుత్వ చర్యతో ఉద్యోగ నియామకాల కోసం ఆరు వేలకుపైగా కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం గ్రూప్ వన్ నుంచి గ్రూప్ ఫోర్ వరకు కొత్త నోటిఫికేషన్లపై చర్చ జరుగుతోంది. కాంట్రాక్టుపై కొనసాగుతున్న కారణంగా పదోన్నతులు ఆలస్యమయ్యాయని ఉద్యోగ సంఘాల నుంచి అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాజా ఉత్తర్వులతో ఉద్యోగులకు పదోన్నతుల అవకాశాలు విస్తరించనున్నాయి. ప్రభుత్వం పదవీ విరమణ అనంతరం కాంట్రాక్టుపై కొనసాగుతున్న 6729 మంది ఉద్యోగులను తొలగించినప్పటికీ అత్యవసరంగా 100 మందికి మాత్రమే తిరిగి అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఎన్వీఎస్ రెడ్డికి తిరిగి అవకాశం ఇవ్వచ్చని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గనుంది. కాంట్రాక్టు ఉద్యోగుల స్థానంలో కొత్త నియామకాలు చేపట్టేందుకు మార్గం సుగమం అవుతోంది. పదోన్నతులు నిలిచిపోవడంపై ఉద్యోగుల నుంచి వచ్చిన అసంతృప్తిని తొలగించేందుకు వీలయ్యే అవకాశం కూడా ఉంది. మరోవైపు కాంట్రాక్టు ఉద్యోగులను ఒక్కసారిగా తొలగించడంపై ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. మొత్తానికి రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయం అటు ఉద్యోగ నియామకాలపై ఇటు రాజకీయ పరిణామాలపై దీర్ఘకాలంలో ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

### ఎక్కువ కాలం వాడకుండా వదిలేస్తే బంగారం

## తుప్పు పట్టిపోతుందా..

**బంగారం నిజంగా తుప్పు పడుతుందా? బంగారు ఆభరణాలను వాడకుండా దాచిపెడితే ఏమవుతుంది? అనే ప్రశ్నలు చాలా మందిలో తలెత్తాయి. తుప్పు అంటే ఐరన్ ఆక్సైడ్. లోహశాస్త్రం ప్రకారం, ఇనుము ఇనుప మిశ్రమాలు (ఉక్కు) మాత్రమే తుప్పు పడుతుంటాయి. తేమ ఆక్సిజన్ ఇనుములో రసాయన ప్రతిచర్యకు కారణమవుతాయి, దీని వలన ముదురు ఎరుపు పొర (తుప్పు) ఏర్పడుతుంది. దీనిని తుప్పు పట్టడం అంటారు. అటువంటి పొర ఏర్పడిన తర్వాత కూడా, అవసరమైన చర్యలు తీసుకోకపోతే, లోహం క్రమంగా దాని సహజ ఆకారాన్ని కోల్పోయి క్షీణిస్తుంది.**

అక్రమ మైనింగ్ కేసులో తన ఇంట్లో స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలను తిరిగి ఇవ్వాలని కోరుతూ గాలి జనార్ధన్ రెడ్డి ఇటీవల తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. కర్ణాటక మాజీ మంత్రి, బిజెపి సభ్యుడు జనార్ధన్ రెడ్డి 2011లో అక్రమ మైనింగ్ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలయ్యారు. ఆ తర్వాత ఆయన బయటే ఉన్నారు. ఓబులాపురం మైనింగ్ కంపెనీ యజమాని గాలి జనార్ధన్ రెడ్డి నుంచి



దాదాపు 53 కిలోల బరువున్న 105 బంగారు ఆభరణాలను సీబీఐ స్వాధీనం చేసుకుంది. స్వాధీనం చేసుకున్న నగలను సీబీఐ నుంచి విడుదల చేసేలా ఆదేశించాలని కోరుతూ ఆయన తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంగారు ఆభరణాలు ఉపయోగించకపోతే, అవి తుప్పు పట్టి విలువ లేకుండా పోయే ప్రమాదం ఉందని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. దీంతో బంగారం నిజంగా తుప్పు పడుతుందా? బంగారు ఆభరణాలను వాడకుండా దాచిపెడితే ఏమవుతుంది? అనే ప్రశ్నలు చాలా మందిలో తలెత్తాయి. తుప్పు అంటే ఐరన్ ఆక్సైడ్. లోహశాస్త్రం ప్రకారం, ఇనుము ఇనుప మిశ్రమాలు (ఉక్కు) మాత్రమే తుప్పు పడుతుంటాయి. తేమ ఆక్సిజన్ ఇనుములో రసాయన ప్రతిచర్యకు కారణమవుతాయి, దీని వలన ముదురు ఎరుపు పొర (తుప్పు) ఏర్పడుతుంది. దీనిని తుప్పు పట్టడం అంటారు. అటువంటి పొర ఏర్పడిన తర్వాత కూడా, అవసరమైన చర్యలు తీసుకోకపోతే, లోహం క్రమంగా దాని సహజ ఆకారాన్ని కోల్పోయి క్షీణిస్తుంది. చాలా వరకు నట్లు, బోల్టులు, విద్యుత్ ఫ్యాన్లు, సైకిల్ గొలుసులు ఆటోమొబైల్ భాగాలలో ఫెర్రస్ మిశ్రమాలను ఉపయోగిస్తారు. వీటిని పెయింటింగ్, నూనె వేయడం, గ్రీజు వేయడం ఇతర పద్ధతుల ద్వారా తుప్పు పట్టకుండా కాపాడుతారు.

**బంగారం, రాగి, ఇత్తడి, వెండి తుప్పు పడతాయా?...** బంగారం ఒక విలువైన లోహం. అధిక ఉష్ణోగ్రతల వద్ద కరిగించి దీంతో ఆభరణాలు తయారు చేస్తుంటారు. బంగారం సాధారణ ఆమ్లాలతో చర్య జరపదు. ఇది ఆక్వా రెజియా (నైట్రిక్ ఆమ్లం మరియు హైడ్రోక్లోరిక్ ఆమ్లం మిశ్రమం) అనే ఆమ్లంలో మాత్రమే కరుగుతుంది. వెండి కూడా ఒక ఉన్నత-స్థాయి లోహం. కానీ అది గాలిలోని సల్ఫర్‌తో (తక్కువ మొత్తంలో) చర్య జరుపుతుంది. ఇత్తడి అనేది జింక్-రాగి మిశ్రమం. ఇది దాదాపు ఖరీదైన నగలు తయారు చేయడానికి ఉపయోగించే లోహంలా కనిపిస్తుంది. అందుకే చాలా మంది శిల్పులు విగ్రహాలను తయారు చేయడానికి ఇత్తడిని ఉపయోగిస్తారు. ఎక్కువ జింక్ వాడటం వల్ల ఆ ఉత్పత్తుల బలం పెరుగుతుంది. అంటే, ప్రధాన లోహం రాగి అయినప్పుడు, ఉత్పత్తి ముదురు రంగులో కనిపిస్తుంది. అయితే, ఇత్తడి తుప్పు పట్టదు, కానీ క్రమంగా అరిగిపోతుంది లేదా వాడిపోతుంది. వాతావరణం ఇత్తడిలోని జింక్‌లో రసాయన మార్పులకు కారణమవుతుంది. రాగి మాత్రమే ఉంటుంది. అందువలన, రంగు మారుతుంది. ఇత్తడి అన్ని రకాల ఆమ్లాలతో రసాయనికంగా స్పందిస్తుంది. రాగి విషయానికొస్తే, కొంతమంది ఇప్పటికీ రాగి కప్పులు మరియు పాత్రలను ఉపయోగిస్తున్నారు. ఎందుకంటే రాగి తుప్పు పట్టదు. సంవత్సరాల ఉపయోగం తర్వాత మనం ఆకుపచ్చ మచ్చలను గమనించవచ్చు. అయితే, రాగి బలమైన ఆమ్లాలతో చర్య జరపదు. మన దేశంలో బంగారం 14, 18, 20, 22, 23, మరియు 24 క్యారెట్లలో లభిస్తుంది (క్యారెట్ - బంగారం స్వచ్ఛతకు ఒక యూనిట్). వీటిలో 22, 18, మరియు 14 క్యారెట్ల బంగారాన్ని నగల తయారీలో ఉపయోగిస్తారు. తక్కువ స్వచ్ఛత కలిగిన 14 క్యారెట్ల బంగారంతో సహా ఏ బంగారు ఆభరణాలు తుప్పు పట్టవని నిపుణులు చెప్తున్నారు. బంగారు ఆభరణాలు ధరించినా, నిల్వ చేసినా, అవి పాతబడిపోతాయి, కానీ తుప్పు పట్టవు. మీరు ఎక్కువసేపు ఆ ఆభరణాలను ధరిస్తే, దానిపై పసుపు-ఆకుపచ్చ పొర ఏర్పడుతుంది, కానీ తుప్పు పట్టదు. బంగారం బలాన్ని పెంచడానికి రాగి వంటి లోహాల వంటి బంగారంలోని మలినాలను ఉపయోగిస్తారు. ఇది ఆభరణాలపై ఒక పొర ఏర్పడటానికి కారణమవుతుంది.

### వేసవిలో పచ్చి మామిడి తింటే ఎన్ని లాభాలో..

## మరి షుగర్ ఉన్నవారు తినొచ్చా..?

పచ్చి మామిడి పండ్లను స్నాక్‌గా తినడం, సలాడ్‌లలో కలపడం లేదా స్మూతీస్‌లో కలపడం ద్వారా మీ ఆహారంలో చేర్చుకోండి. వాటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పచ్చి మామిడి పండ్లు మీ వేసవి ఆహారంలో తప్పనిసరిగా తీసుకోవడం వల్ల ఎండ దెబ్బ నుంచి తప్పించుకోవచ్చు. అంతేకాదు దీన్ని పలు రకాల ఉదర సంబంధ సమస్యలు ఉన్నవారు తింటే ఎంతో మంచిది. ఈ సీజన్ లో పచ్చి మామిడిని ఎందుకు తినాలో మీరూ తెలుసుకోండి... పచ్చి మామిడి పండ్లు పోషకాలు మరియు ఆరోగ్య ప్రయోజనాలకు నిలయం. ఇవి మీ వేసవి ఆహారంలో ఒక అద్భుతమైన పోషకాహారంగా పనిచేస్తాయి. పచ్చి మామిడి మన జీర్ణక్రియకు అవసరమైన నీటిని శరీరానికి సరఫరా చేయడంలో సహాయపడుతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఉదర సంబంధిత సమస్యలు కూడా తొలగిపోతాయి. మామిడి పండును పండ్లలోనే రారాజు అని కూడా పిలుస్తారు. అయితే పచ్చి మామిడిలో విటమిన్లు ఎ, సి, ఇ కాకుండా, క్యాల్షియం, ఫాస్పరస్ , ఫైబర్ వంటి పోషకాలు ఉంటాయి. వేసవిలో దొరికే పచ్చి మామిడి పండ్లు తినడం వల్ల కలిగే కొన్ని అద్భుతమైన ప్రయోజనాలు ఇవి.. రోగనిరోధక శక్తిని పెంచుతుంది : పచ్చి మామిడి పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది శరీర రక్షణ విధానాలను బలోపేతం చేయడంలో మరియు ఇన్ఫెక్షన్లతో పోరాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది : పచ్చి మామిడి పండ్లలోని విటమిన్ ఎ కంటెంట్ ఆరోగ్యకరమైన చర్మాన్ని నిర్వహించడానికి, కణాల ఉత్పత్తిని ప్రోత్సహించడానికి మరియు ప్రకాశవంతమైన రంగు కోసం మరమ్మత్తు చేయడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది : పచ్చి మామిడి పండ్లు ఆహార ఫైబర్ యొక్క మంచి మూలం, ఇది క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది మరియు ప్రయోజనకరమైన గట్ బాక్టీరియా పెరుగుదలకు మద్దతు ఇస్తుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది : పచ్చి మామిడి పండ్లలోని ఫైబర్ మీకు కడుపు నిండినట్లు అనిపించడానికి సహాయపడుతుంది, అతిగా తినడం వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తుంది మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది : పచ్చి మామిడి పండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడంలో మరియు హృదయనాళ శ్రేయస్సును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు : పచ్చి మామిడి పండ్లలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తాయి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి మరియు కణాలను దెబ్బతినకుండా కాపాడుతాయి. ఫ్లూ ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది : పచ్చి మామిడి పండ్లలోని రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలు ఫ్లూ మరియు ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి, ఫ్లూ సీజన్‌లో వాటిని మీ ఆహారంలో గొప్ప అదనంగా చేర్చుతాయి. కంటి ఆరోగ్యానికి తోడ్పడుతుంది : పచ్చి మామిడి పండ్లలోని విటమిన్ ఎ కంటెంట్ మంచి దృష్టిని ప్రోత్సహిస్తుంది మరియు కంటి సంబంధిత వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది : పచ్చి మామిడి పండ్లలో విటమిన్లు ఎ మరియు సి పుష్కలంగా ఉంటాయి, ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి, జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి మరియు బలమైన, మెరిసే జుట్టుకు దోహదం చేస్తాయి.

**గర్భధారణ పోషకాహారం :** పచ్చి మామిడి పండ్లు ఫోలేట్ యొక్క మంచి మూలం, నవజాత శిశువులలో న్యూరల్ ట్యూబ్ లోపాలను నివారించడానికి ఇది అవసరం.

**హీట్ స్ట్రోక్ నుండి ఉపశమనం :** పచ్చి మామిడి పండ్ల సహజ శీతలీకరణ లక్షణాలు వేసవిలో హీట్ స్ట్రోక్ మరియు వేడి సంబంధిత అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

**శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది :** వేసవి నెలల్లో హైడ్రేటెడ్ గా ఉండటానికి పచ్చి మామిడి రసం ఒక రిఫ్రెషింగ్ మరియు రుచికరమైన మార్గం. పచ్చి మామిడిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి షుగర్ పేషెంట్లు కూడా దీనిని తినొచ్చు. పచ్చి మామిడిలో ఉండే ఫైబర్, కాల్షియం మరియు పొటాషియం వంటి పోషకాలు మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి.

### ఘనంగా మహేశ్వరి మల్లాలమ్మ దేవస్థానం

# వార్షికోత్సవాలు

**రామాపురం మార్చి 24 సూర్య న్యూస్ :** శ్రీ మహేశ్వరి మల్లాలమ్మ దేవస్థానం17వ వార్షికోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు రాయచోటి పట్టణం మాసాపేట సుగవాసి రాజారామ్ హైస్కూల్ ప్రక్కన వెలిసిన శ్రీ మహేశ్వరి మల్లాలమ్మ దేవస్థానం17 వ వార్షికోత్సవ కార్యక్రమానికి మేదరసంఘం సభ్యులు ఆహ్వానం మేరకు శుక్రవారం రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసిన సందర్భంగా మేదర సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికి మొదటగా హోమం దగ్గర పూజలు జరిపించి తదుపరి అమ్మవారి దగ్గర ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.




### చక్కని క్రమశిక్షణ లో కూడిన విద్యా ను అందించిన లయోలా పాఠశాల

# మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్

**హిందూపురం మార్చి 28 సూర్య న్యూస్** మునిసిపల్ పరిధిలో కోటిపి పంచాయితి లయోలా పాఠశాలలో జరిగిన వార్షికోత్సవము కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ తో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు.ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందిన, క్రమ శిక్షణకు మారుపేరు కల్గిన ఈ లయోలా పాఠశాలలో చదువు తున్న విద్యార్థులందరూ భవిష్యత్ లో అగ్రస్థానంలో నిలబడుతారని తెలియజేశారు. విద్యార్థులకు పిల్లల్ని ఉద్దేశించి చక్కటి మార్గదర్శకాలు సూచించి, పిల్లల్ని ఆశీర్వదించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు మెమోంట్ లు సర్టిఫికెట్లు బహుకరించారు.ఈ కార్యక్రమంలో కోటీపీ మాజీ సర్పంచ్ ఉమ శంకర్ రెడ్డి, ఐఓబి బ్యాంక్ మేనేజర్ శశాంక్, రిటైర్డు హెడ్ మాస్టర్ గోవింద రెడ్డి, ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్, చర్చి ఫాదర్ ఆంటోని, ఉపాధ్యాయునీ ఉపాద్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




### ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి

# బయ్యారం ఎంపీటీసీ 1 బరిలో నేనున్నా..


**- నీలారపు సంపత్ యాదవ్**

**మహబూబాబాద్ మార్చి 28 సూర్య న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల పై గ్రామ యువత ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గ్రామాల్లో సమస్యలపై ప్రశ్నించే గొంతుకలుగా మారుతున్నారు. కష్టపడి ఇష్టపడి పని చేస్తే అసాధ్యం అనేది లేదు కష్టించి పనిచేస్తూ పలువురికి ఆదర్శంగా నిలవాలనే తపనతో రాజకీయ ల్లోకి రావాలని అనుకుంటున్నా, పార్టీ ఆదేశిస్తే పార్టీ తరపున లేదంటే ఇండిపెండెంట్ అభ్యర్థిగా అయినా ఎంపిటిసి అభ్యర్థి గా నిలబడాలని ఉంది. బయ్యారం మండల కేంద్రానికి చెందిన నీలారపు సంపత్ యాదవ్ తమ మనసులో మాటను శుక్రవారం మీడియాకు తెలిపారు. నిత్యం తమ కుటుంబం వ్యవసాయం పైన ఆధారపడి పనిచేస్తుందని, నేటి రాజకీయాల్లో ఎన్నికల్లో పోటీ చేయాలంటే ప్రధానంగా డబ్బునే నమ్ముకోవాల్సి వస్తుందని వ్యక్తిత్వం మీద నమ్మకం లేకుండా కొంతమంది డబ్బును నమ్ముకుని రాజకీయాలను శాసిస్తున్నారని దానికి చెక్ పెట్టాలనే తపనతోనే బయ్యారం వన్ ఎంపీటీసీగా బరిలో నిలవదలుచుకున్నానని తెలిపారు.నా దగ్గర డబ్బుతోనో ఓట్లు కొనే స్తొమత నాకు లేదు.సమాజానికి మంచి సేవ చెయ్యాలనే దృక్పథంతో మీ ముందుకు వస్తున్నానని రాబోయే స్థానిక సంస్థల ఎంపీటీసీ బరిలో నన్ను ప్రజలు ఆదరించాలని కోరారు.బయ్యారం మండల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తనను ఒక్కసారి ఆదరించాలని కోరారు.ఈ సారి జరగబోయే..స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్,బీజేపీ ప్రధాన రాజకీయ పార్టీల్లో యువతకు ఏ పార్టీ అవకాశం కల్పిస్తుంది..అనేది ఆసక్తిగా మారింది.




## నేడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**హిందూపురం మార్చి 28 సూర్య న్యూస్** శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించుకోవా లని స్థానిక తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే వారి కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రతి వార్డులోని నాయకులు కార్యకర్తలు వారి వారి వార్డులలో శనివారం ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటల వరకు జెండా ఆవిష్కరణ చేయాలన్నారు.ఆ తరువాత ఉ.9:30 గంటలకు నుండి 10:00 గంటలకు స్థానిక నాలుగు సింహాల ఎన్టీఆర్ సర్కిల్ నందు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా జెండా ఆవిష్కరణ జరుగునని తెలిపారు.అనంతరం తారకరామ సర్కిల్ నందు నందమూరి తారక రాముని విగ్రహానికి పూలమాల సమర్పించే కార్యక్రమం నిర్వహించబడునని పేర్కొన్నారు.ప్రతి తెలుగుదేశం పార్టీ సైనికులు కుటుంబ సభ్యులు తప్పక హాజరు కావాలన్నారు.



## టూరిజం హబ్ గా జగ్గయ్యపేట : ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట మార్చి28 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజక వర్గాన్ని టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు.శుక్రవారం ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులతో కలిసి జగ్గయ్యపేటలోని ధనంబోడు,ఉర చెరువు మరియు ముక్త్యాల ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం తాతయ్య మాట్లాడుతూ జగ్గయ్యపేట ముక్త్యాల మరియు ఊర చెరువు ప్రాంతాల్లో బోటింగ్ ఏర్పాటు, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముక్త్యాలలో టూరిజం యాత్రికుల కొరకు గెస్ట్ హౌస్ ఒకటి నిర్మాణం చేయడం జరిగిందని దానిని మరల ఈ ప్రభుత్వంలో వాడుకలోకి తీసుకొచ్చే విధంగా చేయడంతోబాటు బోటింగ్ ఏర్పాటుకు కూడా ప్లాన్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పెనుమత్స వర్మ, ఉమ్మర్,రవి, నాగేశ్వరరావు,డివిజనల్ మేనేజర్ కృష్ణ కుమార్,ఆర్డి ప్రసన్నలక్ష్మి, డిటిఓ శిల్ప,శ్రీధర్ ,మణి తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### విద్యుత్ మీటర్ రీడర్ యూనియన్ నాయకులు

**దేవనకొండ మార్చి 28సూర్య న్యూస్ :** మండల పరిధిలోని టర్నింగ్ నందు విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఏఈ కి శుక్రవారం రోజు విద్యుత్ మీటర్ రీడర్ యూనియన్ నాయకులు నరేష్, ఖలీల్ వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థనే నమ్ముకొని దాదాపుగా 10 నుండి 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని వారు అన్నారు.అలాగే విద్యుత్ మీటర్ రీడర్స్, స్మార్ట్ మీటర్స్ బిగిస్తున్న తరుణంలో మీటర్ రీడర్లు కు వేతనాలు తగ్గుతున్నాయి అలాగే ఉపాధి కోల్పోయి రోడ్డున పడకుండా విద్యుత్ సంస్థలోని ప్రత్యామ్నాయ ఉపాది కల్పించాలని,ఎస్రో అకౌంట్ ద్వారా ప్రతి నెల వేతనాలు చెల్లించాలని ఎన్నిసార్లు యాజమాన్యం దృష్టికి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం అవ్వకపోవడంతో 2025 ఏప్రిల్ ఒకటో తారీకు నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి మీటర్ రీడర్స్ సమ్మెలోకి వెళ్లాలని 2025 ఫిబ్రవరి 20న మహాసభలో తీర్మానించడం జరిగిందని వారన్నారు.అలాగే మీటర్ రీడర్స్ ను ఐటిఐ అర్హత ఉన్న వారిని సిఫ్ట్ ఆపరేటర్ గాను, అలాగే వాచ్ అండ్ వార్డ్ గా, ఎం.ఆర్.టి లో స్కిల్డ్ అండ్ ఆఫ్ స్కిల్డ్ వర్కర్ గా అర్హతను బట్టి కంప్యూటర్ ఆపరేటర్స్ గాను, అటెండర్స్ గాను, వాచ్మెన్ గాను, డ్రైవర్లు గాను, బ్రేక్ డౌన్ గ్యాంగ్ (3ం1 ముగ్గురు ఐటిఐం1 అన్ స్కిల్డ్ వర్కర్) నియమించటం వలన ట్రీ కటింగ్,మెయింటెనెన్స్ మరియు 12 రోజులు రీడింగ్ అనంతరం మీటర్ రీడర్లును డి లిస్టులకు, మీటర్లు మార్చడంలో ఉపయోగించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, హరికృష్ణ, మొహమ్మద్ ఆలీ, హుసేని తదితరులు పాల్గొన్నారు.



### 19,10,000 ల రూపాయలకు మున్సిపల్ సుంకాల

# వేలం పాటను దక్కించుకున్న పి.గురుస్వామి

**డోన్ మార్చి 28 సూర్య న్యూస్** మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపాలిటీకి చెందిన సుంకాలకు వేలంపాటలు మూడు పర్యాయాలు నిర్వహించిన వేలం పాఠం దారులు ఎవరు ముందుకు రాకపోవడంతో టెండర్ల ప్రక్రియకు అనుమతి ఇవ్వడంతో వేలంధారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ డోన్ మున్సిపాలిటీకి సంబంధించి వారం తపు సంత,దినసరి కూర గాయల మార్కెట్, బస్టాండ్,జంతుశాలలకు గత మూడు పర్యాయాలు పాఠం దారులు ఎవరు ముందుకు రాకపోవడంతో మార్కెట్ సుంకాలకు సంబంధించిన వేలంపాటను 19,10,000 రూపాయలకు గురుస్వామి హెచ్చు దారునిగా దక్కించుకున్నట్లు తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అనంతరం సుంకంకు సంబంధించిన ఆర్డర్స్ ను వేలం పాట హెచ్చు దారునికి అందించడం జరుగుతుందని తెలిపారు.




### బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో

# శీలం భాస్కర్ నాయుడు గెలుపు

**డోన్ మార్చి 28 సూర్య న్యూస్** డోన్ పట్టణంలోని కోర్టు నందు శుక్రవారం ఎన్నికల అధికారి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో డోన్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా శీలం భాస్కర్ నాయుడు 159 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బార్ అసోసియేషన్ లో జనరల్ సెక్రెటరీగా మద్దయ్య,ట్రెజరీగా శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరీ రవి మోహన్,మహిళా ప్రతినిధిగా కుమారి లు గెలుపొందిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు నాకు ఓటు వేసి 159 కోట్ల అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బార్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ బార్ అసోసియేషన్ అడ్వకేట్లు, వెంకటనాయునిపల్లె గ్రామస్తులు, పాల్గొన్నారు.



### గ్రామీణ ఉపాధి కల్పన హామీ పథకంపై

# అవగాహన సమావేశం

**చాగల్లు మార్చి 28 సూర్య న్యూస్ :** మండలంలోని చాగల్లు గ్రామంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆర్ శ్రీదేవి అధ్యక్షతనలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందితో గురువారం సాయంత్రం నిర్వహించచన సభలో మాట్లాడుతూ ఏప్రిల్ , మే మరియు జూన్ నెలలో నిర్వహించే ఉపాధి కల్పన ప్రణాళికలో పంచ ప్రాధాన్యాలైన పశువుల నీటి తొట్టెల నిర్మాణాల లక్ష్యంపై మేరకు ఫారం పౌండ్ల నిర్మాణం పూర్తి చేయుట , పంట కాలువల పూడిక తీయుట మరియు సాగునీటి చెరువులపై పూడిక తీయుట ల పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



### కారుణ్యజన్ముడు పుట్టపర్తి

# నారాయణాచార్యులు

**ప్రొద్దుటూరు మార్చి 28 సూర్య న్యూస్:** శివతాండవం వంటి మహాకావ్యసృష్టి కోసమే జన్మించిన కారణజన్ముడని మహాకవి పుట్టపర్తి నారాయణాచార్యుల జయంతి సందర్భంగా పుట్టపర్తి సాహితీ పీఠంప్రధాన కార్య దర్శి జింకా సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శుక్రవారం ఉదయంస్థానిక అగస్టేశ్వర ఆలయంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టపర్తి వారు పూర్వజన్మ సుకృతం చేతనే బాల్యంలోనే భారత భాగవతాల గ్రంధాలను ఆపోసనబట్టిచందస్సు సైతం తెలియని చిన్న వయసులో 12వఏటనే పెనుగొండ కావ్యం రాశారని తర్వాత తన జీవిత కాలంలో 150 గ్రంధాలు రాసిన అపర మేధావి అని 14 భాషల్లో పాండిత్యం కలిగిన గొప్ప మహనీయులను కొనియాడారు. శివతాండవం ఇతరులు ఎవరు రాయటానికి వీలుకాని అని సాధ్యమైన కావ్యమని సంగీత సాహిత్య నృత్యం కూడిన కావ్యమని అటువంటి కావ్యాన్ని ఆంధ్ర సరస్వతికి ఆభరణంగా ఆయన అందించాలని ప్రస్తుతించారు.ఈ కార్యక్రమంలో వేద పాఠశాల విద్యార్థులు అధ్యాపకుడు వెంకటేశ్వర శర్మ,మహేష్, ఉదయ్, పీఠం సహాయ కార్యదర్శి కొత్తపల్లి శీను, కాశీవరపు వెంకటసుబ్బయ్య, పల్లా రామారావు తదితరులు పాల్గొన్నారు.



### ప్రపంచ రంగస్థల నాటక దినోత్సవం సందర్భంగా

# తుమ్మల హరినాథ్‌కు సన్మానం

**రామాపురం మార్చి 28 సూర్య న్యూస్:** ప్రపంచ రంగస్థల నాటక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి27న జరుపుకుంటారు. అంతర్జాతీయ రంగస్థల నాటక సంస్థ 1961లో



ఈ దినోత్సవాన్ని మొదట ఏర్పాటు చేసింది. ప్రతి సంవత్సరం నాటక ప్రదర్శనల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా వేదికలపై కళాకారు లతో అప్పటి నుండి ఇప్పటి వరకు నిర్వహించబడుతుంది. మరుగున పడుతున్న కళాకారులను ఆదరి స్తూ కర్ణాటక రాష్ట్రంలోని చింతామణి లోని శ్రీ విద్యా గణపతి రంగస్థల కళామందిరం నందు ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భముగా ఈ ఏడాదికి గాను మార్చ్ 27 గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సకల కళారంగం – ఆల్ ఇండియా కళారంగ సంస్థ తెలుగు, తమిళం, కన్నడ పౌరాణిక పద్యనాటక ప్రదర్శనలు చేసిన పలువురు కళాకారులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లె కి చెందిన రంగస్థల కళాకారుడు తుమ్మల హరనాథ్ ను ఆల్ ఇండియా కళారంగం వ్యవస్థాపక అధ్యక్షులు మాడుగుల సుదీర్, శాలువతో సన్మానించి మెమెంటోను, ప్రశంసా పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడుకు చెందిన ఆల్ ఇండియా కళారంగం కమిటీ సభ్యులు ఎం. రవివర్మ, వంగపండు కృష్ణ, హెచ్. ఎన్. శ్రీనాథ్, ఆల్ ఇండియా కళా రంగం తమిళనాడు కన్వీనర్ శంకరనారాయణ, కర్ణాటక కన్వీనర్ శ్రీనివాస్ ,రాము , బాలకృష్ణ,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి28 సూర్య న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం నందిగామలోని యాదవ బజార్లో ఉన్న పార్టీ కార్యాలయంలోజిల్లా ఇంచార్జి శ?దొండపాటి శామ్యూల్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది.సమావేశం లో ముందుగా బహుజన్ సమాజ్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుగా నందిగామకు చెందిన యరగొర్ల ఉదయ్ కిరణ్ యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ పంపిన నియామక పత్రాన్నిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చులకూర పుష్పరాజు, రాష్ట్ర కార్యదర్శులు కొదమల ప్రభుదాసు, గంగవరపు దేవాలతో కలిసి యరగొర్ల ఉదయ్ కిరణ్ యాదవ్ కు అందచేశారు. అనంతరం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చులకూర పుష్పరాజ్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ మహాత్మా జ్యోతిబా పూలే జన్మదిన సందర్భంగా ఏప్రిల్ 11వ తేది ఎన్టీఆర్ జిల్లాలో ధర్నాను విజయవాడ కలెక్టరేట్ వద్ద నిర్వహించడం జరుగుతుందని, ఈ ధర్నాకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తరలించి విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.విశిష్ట అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శులు కొదమల ప్రభుదాస్, గంగవరపు దేవాలు మాట్లాడుతూ జిల్లాలో అన్ని నియోజక వర్గాల్లో పార్టీని శక్తివంతంగా నిర్మాణం చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని, త్వరలో సభ్యత్వాలు కూడా పూర్తిచేయాలనీ కార్యవర్గ సభ్యులను కోరారు.జిల్లా అధ్యక్షులు యరగొర్ల ఉదయ్ కిరణ్ యాదవ్ మాట్లాడుతూ, పార్టీ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని, పార్టీని జిల్లాలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమం లో దాసరి కృష్ణ, విజయవాడ నగర అధ్యక్షులు డేనియల్,నందిగామ నియోజకవర్గం నాయకులు దున్న కోటేశ్వరరావు,మేకల దుష్యంత్,మేడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




సూర్య
శనివారం 29 మార్చి, 2025

# సూర్య వెలుగు ఎఫెక్ట్

## అభివృద్ధి చేస్తానన్న సర్పంచ్ ఎక్కడ అనే శీర్షిక కు స్పందించిన గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు

**పెద్దకడబూర్ మార్చి 28 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని మాల కాలనీలో ఎన్నో రోజులుగా




శనివారం 22 మార్చి, 2025
అభివృద్ధి చేస్తానన్న
సర్పంచ్ ఎక్కడ..?
సూర్య
www.suryavelugu.in 22 Mar 2025 - Page 7



నిరుపయోగంగా మారిన వాటర్ ట్యాంకును సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక లో రావడంతో గ్రామ సర్పంచ్, ప్రజా పరిషత్ అధికారులు స్పందించారని మాల కాలనీవాసులు విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీడీవో నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు దాహం తీర్చడమే మా లక్ష్యం అని ప్రజలు వేసవికాలంలో ఎవరు కూడా ఇబ్బంది పడకూడదని మండలంలో ఇంకా సమస్యలుంటే నాకు చేరవేయాలని అతి తొందరలో ప్రజాసమస్యలు పరిష్కరిస్తానని అధికారులు తెలిపారు.సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ కాలనీవాసులు వాటర్ ట్యాంక్ గురించి ఎటువంటి సమాచారం నాకు గాని పంచాయతీకి కానీ తెలుపలేదు అన్నారు. అలాగే ఇప్పటికైనా గ్రామంలో ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే సర్పంచ్ కి గాని పంచాయతీకి గాని తెలియజేయవలసిందిగా రామాంజనేయులు పెద్దకడూరు ప్రజలకు తెలియజేశారు.

## వైయస్సార్ సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శిగా

# తుగ్గలి శ్రీనివాసరెడ్డి

**తుగ్గలి మార్చి 28 సూర్య న్యూస్** మండల కేంద్రమైన తుగ్గలి కి చెందిన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తమ్మారెడ్డి కుమారుడు తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి ని వైయస్సార్సీపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గా నియమిస్తూ వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అన్నదాత సుఖీభవ కింద సంవత్సరానికి 20 వేలు రూపాయలను ఇస్తానని కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేదని,వచ్చి 8 నెలల దాటిన ఇంతవరకు డబ్బులను విడుదల చేయలేదన్నారు.అదే విధంగా రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు గురించి తన వంతు కృషి చేస్తానన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**విజయవాడ మార్చి 28 సూర్య న్యూస్ :** నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని 45 వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య తెలిపారు. సితార



ప్రాంతానికి చెందిన దారపనేని చెన్నకేశవులుకు భవానిపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తో కలిసి అందజేశారు. చెన్నకేశవులు అనారోగ్యం బారిన పడటంతో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 20 వేలు మంజూరయ్యాయి.అందుకు సంబంధించిన చెక్కును అందజేశారు. సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు అండగా నిలుస్తుంది కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య తెలిపారు. ఎన్డీఏ కూటమి నేతలు అలుగుండ్ల సుబ్బారెడ్డి, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## రైతుపంట భూసార పరీక్షలు

# విడుదల చేసిన ఏవో మల్లిక

**రైల్వే కోడూరు మార్చి 28 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ మండల అధికారి ఏవో మల్లిక భూసార పరీక్ష పథకంలో భాగంగా మండలంలోని అన్ని



గ్రామాల నుండి సేకరించిన మట్టి నమూనాలను పరిశీలించి పరీక్ష ఫలితాలను రైతులకు అందజేసి వివరించడం జరిగినది 2024 25 సంవత్సరము నాటికి ఓబులవారిపల్లె మండలం నందు 600 మంది మట్టి నమూనాలు సేకరించి ప్రయోజకులకు పంపడం జరిగినది పరీక్ష ఫలితాలను రైతులకు అందజేసి భూసార స్థితిగతులను రైతులకు తెలియజేయడం జరిగినది మండలంలోని దాదాపు అన్ని పొలాల నందు సేంద్రియ కర్బలం శాతం 0.50% నాటికి తక్కువగా ఉన్నది సేంద్రియ పదార్థాలని భూమి లోపల పెంపొందించాలని సేంద్రియ ఎరువులు పశువులు ఎరువులు పచ్చ రొట్టెఎరువులు సల్లుకోవాలి చేంజ్ కర్బలం శాతం 0.5 నుండి 2.శాతం ఉన్న నేలలో పంటలకు ఉపయోగపడేది సూక్ష్మజీవులు అదనంగా ఉంటాయి రైతు సోదరులకు పై వాటిగా కాంప్లెక్స్ ఎరువులు వాడకం తగ్గి సూటిగా ఎరువులను వేయడం ద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గు తగ్గుటమే కాకుండా ఎరువులు వినియోగించుకోవడం శాతం పెరుగుతుంది ప్రతి రైతు భూసారాన్ని పెంచుకోవడానికి ఆలోచనలు చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఉపయోగకరమైన సారవంతమైన నేలను ఇవ్వగలుగుతాము రైతులందరూ ఈ సమావేశానికి హాజరడం జరిగినది.

## వాడపల్లి దేవస్థానంలో అభివృద్ధి పనులు

# ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

**ఆత్రేయపురం మార్చి 28 సూర్య న్యూస్:** కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో శుక్రవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన 50 రూపాయల క్యూలైన్ వారధిని అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన పేవర్ బ్లాక్ ఉచిత క్యూలైన్ ను ప్రారంభించారు.అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు భక్తులకు స్వామి వారి దర్శన విషయంలో సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ఫ్లైఓవర్ పనులను ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరను అడిగి తెలుసుకున్నారు. శనివారం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదని, స్వామివారి దర్శనం మరింత వీలుగా అయ్యేటట్టు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కరుటూరి నరసింహారావు, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ),కాయల జగన్నాథం కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## ఏడువారాల వాడపల్లి వెంకన్నకు

# 50 వేలు విరాళం

**ఆత్రేయపురం మార్చి 28 సూర్య న్యూస్:** వాడపల్లి వెంకన్న ఆలయానికి భక్తులు విరాళం అందజేశారు.వాడపల్లి ఏడువారాలు, ఏడు ప్రదక్షిణాలు ఏడు జన్మల పుణ్యఫలంగా




పిలవబడుతున్న కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి వెంకన్న ఆలయానికి, మచిలీపట్నం గ్రంధి అనిల్ కుమార్, సుప్రియ దంపతులు వారి కుటుంబ సభ్యులు 50,000 రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. సూపర్డెంట్ రాంబాబుకి దాతలకు స్వామివారి చిత్రపటం ఇచ్చి సత్కరించక, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరావు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## వడదెబ్బ గూర్చి ప్రజలకు అవగాహన..

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఫిరోజా బేగం

**ధర్మవరం మార్చి 28 సూర్య న్యూస్** మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, రావులచెరువు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి




డాక్టర్ ఫిరోజా బేగం, డిఐఓ దగ్గర శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల పలు రికార్డులను వారు తనిఖీ చేశారు. అలాగే వేసవికాలంలో ప్రజలు ఏ విధంగా ఉండాలి? తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి ప్రజలకు తెలపాలని, ముఖ్యంగా వడదెబ్బ గూర్చి కూడా తెలియజేయాలని వారు తెలిపారు. ల్యాబ్ రికార్డులను తనిఖీ చేసి తగు సూచనలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. తదుపరి ఇమ్యునేషన్, ఎన్ సి డి, ఆర్ సి హెచ్ ప్రోఫార్మెన్స్, పి ఎం జె ఏ వై కార్డ్స్ డెలివరీస్ గూర్చి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో నాగేంద్ర నాయక్, వైద్యులు డాక్టర్. దిలీప్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

## చాగల్లు ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

**చాగల్లు మార్చి 28 సూర్య న్యూస్ :** మండలంలోని చాగల్లు గ్రామంలోని ముస్లిం సంఘం ఆధ్వర్యంలో ముస్లిం యొక్క పవిత్ర మాసమైన రంజాన్ సందర్భముగా ఇఫ్తార్ విందు ను



చాగల్లు గ్రామంలో గురువారం రాత్రి ఏర్పాటు చేశారు ఈ సందర్భంలో ఈ విందులో ముఖ్య అతిథిగా కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఆళ్ళ హరిబాబు , నాదెళ్ల నాని , కరుటూరి సతీష్ , తాళ్లూరి ప్రసాద్ మరియు కాంగ్రెస్ నాయకులు రఫీ ఉలా బెగ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి 50వేల ఆస్తి నష్టం

### ఆదుకోవాలని బాధితుని మొర

**హొళగుంద మార్చి 28 సూర్య న్యూస్:** మండలంలోని గజ్జహల్లి గ్రామంలో హొటల్ వ్యాపారం చేస్తూ తన జీవనాన్ని సాగిస్తున్న గజ్జహల్లి గ్రామవాసి ధదేసూగూర్ ఆలం భాష ఇంట్లో ఉన్నట్లుండి గ్యాస్ పేలి ఇంటిలోని సామాన్లు అగ్నికి ఆహుతి అయ్యాయని బాధితుడి బంధువులు తెలిపారు. ఆయన చెప్పిన వివరాల మేరకు ఉన్నట్లుండి గ్యాస్ తేలడంతో విపరీతమైన అగ్ని మంటలు చెలరేగి ఇంట్లోని సామాన్లంతా పబ్లిక్ ఆహుతయాయని వారు



పేర్కొన్నారు. అయితే ఈ ప్రమాదంలో ఎవరికి ప్రాణహాని జరగలేదని అయితే బాధితుడికి మాత్రం సుమారు 50000 వరకు ఆస్తి నష్టం జరిగిందని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. అయితే చల్లా చదిరైన అగ్నిని స్థానికులు నీళ్లు వేసి ఆర్పారు. చివరకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా ఇంట్లోని సామాన్లు మాత్రమే కాలి బూడిదయాయని వారు చెప్పుకొచ్చారు.

## ముస్లింల శాంతియుత నిరసన

**గోరంట్ల మార్చి 28 న్యూస్:** పట్టణం లోని జమియత్ ఉలమా-ఏ హింద్ ఆధ్వర్యంలో అన్ని మసీదులలో శుక్రవారం నమాజు తర్వాత, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్లు ముస్లిం సమాజానికి చాలా అన్యాయం చేకూర్చేలా ఉన్న ఈ నల్ల చట్టాన్ని వ్యతిరేకిస్తూ గోరంట్ల




పట్టణంలోని అన్ని మసీదులలో కుడి చేతికి నల్ల బ్యాడ్జి కట్టుకొని ఈ వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్లు కి వ్యతిరేకంగా ముస్లింలు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి మసీదు యొక్క కమిటీ పెద్దలు, జమియత్ ఉలమా సభ్యులు మత పెద్దలు, యువకులు మరియు గోరంట్ల ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హిందూపురం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా

# అశ్వర్త నారాయణరెడ్డి

**హిందూపురం మార్చి 28 సూర్య న్యూస్:** స్థానిక పురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ రూరల్ మండల కన్వీనర్ అశ్వర్త నారాయణరెడ్డి ని శుక్రవారం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎంపికైన అశ్వర్త నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పద్మభూషణ్ అవార్డు గ్రహీత స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కి కృతజ్ఞత తెలిపారు హిందూపురం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి వ్యాపార నిమిత్తం వచ్చే రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశారు. అదేవిధంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎంపికకు సహకరించిన హిందూపురం నియోజకవర్గం సమన్వయకర్త శ్రీనివాసరావు, వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర ,స్థానిక టిడిపి, బిజెపి, జనసేన నాయకులకు ,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



# సేంద్రీయ ఎరువులపై అవగాహన సదస్సు

**సి.బెళగల్ మార్చి 28 సూర్య న్యూస్** మండలంలోని గొల్లల దొడ్డి గ్రామంలో వినూత్న అగ్రిటెక్ వారు సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినూత్న ఆగ్రోటెక్ మార్కెట్ డెవలప్మెంట్ ఆఫీసర్ కే కిరణ్ కుమార్ రైతు అవగాహన సదస్సును ఏర్పాటుచేసి సేంద్రియ ఎరువుల గురించి మాట్లాడుతూపంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి.రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి.ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు,జీవన ఎరువులు గురించి వివరించారు.సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు.అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు ."వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు,యోధ సిఎంఎస్



జీవన్ గోల్డ్,రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్,గ్రో హై లిక్విడ్,డెల్టా ప్రో,తులిప్, యువరాజ్,డైనమైట్,జనని, ట్రిగర్ %××%, టర్బో %××%, కేజీఎఫ్6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ ,రత్నా,పృధ్వీరాజ్, తిరంగా,నైట్స్, త్రిలోక్,ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్,అవనీ గోల్డ్,అవనీ జింక్ ప్లస్ (జి33%ఎస్15%),అవనీ న్యూట్రిసోల్ (కేఎంఎస్-22.18.20),అవనీ కాబన్,అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) ,అవనీ సీ గోల్డ్ (లిక్విడ్),అగ్ని,విభా ప్లస్, వాల్ట్,ధన్వి ,వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జిఎం శ్రీనివాస రెడ్డి,మరియు ఎఎస్ఎం లింగన్న, ఎఫ్ఎ నాగేష్,గిడ్డయ్య, కె.కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ఆరుగురు చిన్నారులు అదృశ్యం

**ఆలమూరు మార్చి 28 సూర్య న్యూస్:** ఆరుగురు చిన్నారులు అదృష్టమైన ఘటన మండల కేంద్రమైన ఆలమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై అశోక్ తెలిపిన



వివరాలు ప్రకారం ఆలమూరు ఖద్రికపేటకు చెందిన కొమరగిరి కరుణ(14), కొమరగిరి పృథ్వి వర్మ(12), గంధం సత్యనారాయణ (13), మద్రి సంతోష్(14), కోమరిగిరి పండు(12), కోమరిగిరి మారుతి(12) అనే ఆరుగురు చిన్నారులు ఈనెల 24వ తేదీన అదృశ్యమయ్యారన్నారు. వీరందరూ పలు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు అన్నారు. ఇటీవల పాఠశాలకు వెళ్లకపోవడం తో తల్లిదండ్రులు మందలించారని ఇంటి నుండి వెళ్లిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపిన వివరాలు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు ఎస్సై 9440904849, రూరల్ సీఐ 9440796527 తెలియపరచాలని, తగిన పారితోషం అందిస్తామన్నారు.

### నేడే తెలుగుదేశం పార్టీ జెండా ఆవిర్భావ దినోత్సవం

# ఘనంగా నిర్వహిద్దాం

**మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**


**ప్రతి గ్రామపంచాయతీలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ**

**పార్టీ నాయకులు కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం**

**మండల క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్**

**చిన్న గొట్టిగల్లు మార్చి 28 సూర్య న్యూస్ :** మండలంలో ప్రతి గ్రామపంచాయతీలలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని చంద్రగిరి







ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు నేడే మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మండల క్లస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మార్చి 29న శనివారం ఉదయం 9 గంటలకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దామని మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి, మండల క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడిందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలలకే. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సహకారంతో చిన్నగొట్టిగల్లు మండలంలోప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు లేని గ్రామ గ్రామాలనుగుర్తించి ప్రతి వీధిలో సీసీ రోడ్లు మంజూరుకు ఎమ్మెల్యే పులివర్తి నాని కృషి చేశారన్నారు . మండల ట్రస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలున్నారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీకి ఉన్నంత కార్యకర్తల బలం ఏ పార్టీకి ఆదరణ లేదన్నారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మండల కస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్ అన్నారు.అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ ఆవిర్భా దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# నేటి నుండి అంగన్వాడి శిక్షణా తరగతులు

**రావులపాలెం మార్చి 28 సూర్య న్యూస్ :** అంగన్వాడీ కార్యకర్తలు తగు జాగ్రత్తలు పాటించి చిన్నారులపై శ్రద్ధ వహించాలని కొత్తపేట సిడిపిఓ ఎ గజలక్ష్మీ అన్నారు. శు



క్రవారం మండలపరిధి ఈతకోట జడ్పీ ఉన్నత పాఠశాలలో సూపర్ వైజర్స్ ఆధ్వర్యంలో మండలస్థాయి లో నిర్వహించిన అంగన్వాడి కార్యకర్తల పోషణ్ భీ-పఢాయ్ భీ శిక్షణా తరగతులకు ముఖ్యఅతిథులుగా సిడిపిఓ ఎ గజలక్ష్మి,ఎంఈఓ లు బి శ్రీనివాస రాజు,నాగేంద్ర కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెఎస్ వి కృష్ణారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ చిన్నారుల విద్య, ఆరోగ్యం విషయంలో అంగనవాడి కార్యకర్తలు తగు జాగ్రత్తలు పాటిస్తూ వారిపై శ్రద్ధ వహించారన్నారు.పోషణ్ భీ పఢాయ్ భీ అనేది ప్రభుత్వం మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ఈసిసిఈ టాస్కోర్స్ సిఫార్సు లను అనుసరించి రూపొందించబడిందన్నారు. 0-6 సం. పిల్లలకు సమగ్రమైన, నాణ్యమైన ప్రారంభ ప్రేరణ,పూర్వ ప్రాథమిక విద్యను ప్రోత్సహించడం, సంరక్షించడం, ఆటపాటల ద్వారా ఈ విద్యను అందించడం, ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించడం, తల్లిదండ్రులకు ఇవ్వడం, తదితర అంశాలపై ఆమె కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈశిక్షణా కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగసత్యవేణి,ఫాతిమాబేగం, హిమశ్రీ,అరుంధతి,అధిక సంఖ్యలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత


**హొళగుంద మార్చి 28 సూర్య న్యూస్:** మండలంలోని కర్ణాటక సరిహద్దు గ్రామమైన మార్లమడికి వద్దగల హగరీ వేదవతి నది నుండి అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు. ఎస్సై దిలీప్ కుమార్ తెలిపిన వివరాల మేరకు గత రెండు మూడు రోజుల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను జిల్లా మైనింగ్ శాఖకు అప్పగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# సమాచార హక్కు చట్టం మొదటి అప్పీలేట్ పై స్పందన

**ధరఖాస్తు దారుడికి పౌరసమాచార అధికారి వలన ప్రాణహాని కలదు**

**అవినీతి బయటపడుతుందని పౌరసమాచార అధికారి,సంఘమిత్ర కుమ్మక్కు**

**చౌడేపల్లి మార్చి28 సూర్య న్యూస్ :** జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ(వెలుగు) లో జరిగిన అక్రమాలు వెలికి తీయడానికి సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం 18 ఫిబ్రవరి 2025 న చౌడేపల్లి వెలుగు కార్యాలయానికి సదరు కార్యాలయానికి సంబందించిన స్వచ్చందముగా వెల్లడించవలసిన 17 అంశముల నివేధికను,మండల సమాఖ్య లో గల 32 గ్రామ న మాఖ్యలకు న ంబందించి వరు న గామూడు నెలలు శ్రీనిధి,బ్యాంకులింకేజీ,ఉన్నతి,సి.ఐ.యఫ్ కు సంబందించిన బకాయిల వివరాలు,చారాల గ్రామ సమాఖ్య 1 లో ఏయే సంఘాలు లెక్కలు తేడాలున్నాయని,అటువంటి గ్రూపు సభ్యుల పైన వెలుగు ఆద్వర్యం లో తీసుకున్న చర్యలు,గత ఐదు సంవత్సరాలు గా సంఘమిత్రల పై ఏవైనా అభియోగాలు ఉన్నాయా,వాటి వివరాలు,చారాల గ్రామ సమాఖ్య శ్రీరామ మహిళా సంఘం 1999 లో ఏర్పాటు చేశారు.అప్పటి నుండి నిర్వహించిన మినిట్స్ పుస్తకాలు,బ్యాంకు వివరాలు,గ్రూపు సభ్యుల చేరికలు తొలగింపులు,వి.ఓ బకాయిలు,శ్రీనిధి బకాయిలు,గ్రూపు ప్రారంభం నుండి జరిగిన ఆడిట్ వివరాలు,సంఘమిత్రలు,కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు,అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ సందర్శించిన వివరాలు,స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పుంగనూరు బ్రాంచ్ అకౌంట్ నెంబర్ 11372065236, ఇండియన్ బ్యాంకు చౌడేపల్లి బ్రాంచ్ 6809198385 అకౌంట్లకు సంబంధించిన స్టేట్ మెంట్లు,సమాచారం అడిగిన వారి పేర్లు గోప్యంగా ఉంచాలని, సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం 2(జే)(2) ప్రకారం ప్రతిపేజిని ధృవీకరించి, 2(జే) (1) ప్రకారం రికార్డుల తనిఖీ కోసం సమాచారం అడగడం జరిగింది. ఐతే పొంతన లేని సమాధానాలు ఇవ్వడమే కాకుండా గతం లో ధరఖాస్తు దారుడు సమాచారం కొరకు ధరఖాస్తు చేసుకున్నాడని, సమాచారం ఇచ్చామని,కూడా



DISTRICT RURAL DEVELOPMENT AGENCY :: CHITTOOR

From
Smt.B.Sreedevi, M.Sc., M.Phil.,
Project Director (FAC),
DRDA,Chittoor.

To
The Assistant Project Manager,
M.S.Coordination, Chowdepalle (M),
Chittoor District.

Roc.No.DRDA/D/223/RTI/20 Dt. 26/03/2025

Sub :- DRDA/Velugu, Chittoor – RTI Act, 2005 – Information sought by Sri.V.Hari Prasad, D.No.2-27(A), Charala (P&V), Chowdepalli Mandal, Chittoor District with APM, (MS Coordination), Chowdepalli mandal – Applicant informed total information not furnished and given letter to 1st Appellate Authority submitted – Reg.

Ref :- 1. Lr.No.Nil, Dt.18.02.2025 of Sri.V.Hari Prasad, D.No.2-27(A), Charala (P&V), Chowdepalli Mandal, Chittoor District sent to APM (MS Coordination), Chowdepalli.
2. Lr.No.Nil, Dt.20.03.2025 of Sri.V.Hari Prasad, D.No.2-27(A), Charala (P&V), Chowdepalli Mandal, Chittoor District.

*** *** ***

It is to inform that in the reference cited, Sri.V.Hari Prasad, D.No.2-27(A), Charala (P&V), Chowdepalli Mandal, Chittoor District has requested information relates to VOs in Chowdepalli mandal vide reference 1st cited with APM (MS Coordination), Chowdepalli mandal. The applicant requested (9) different issues where he required the information, but the APM (MS Coordination) has not given full information to the applicant.

In this regard, he approached 1st Appellate Authority, PD., DRDA., Chittoor for necessary instructions to the APM (MS Coordination), Chowdepalle mandal for furnishing the entire information request by him.

Therefore, the APM (MS Coordination), Chowdepalle mandal is hereby directed to furnish the information requested by the Sri.V.Hari Prasad, Charala (P&V), Chowdepalli mandal according to Information Act, 2005 and take proper acknowledgement from the applicant under intimation to this office.

Yours faithfully,

Project Director,
DRDA., Chittoor.

Copy to Sri.V.Hari Prasad, D.No.2-27(A), Charala (P&V), Chowdepalli Mandal, Chittoor District.

సమాచారం ఇవ్వడమే కాకుండా సంఘమిత్ర ద్వారా గ్రామం లో ఎక్కడైతే సమస్య ఉందో అక్కడ అందరికి తెలిసేవిధముగా చేశారు.ఐతే ప్రస్తుతం సదరు సమాచార హక్కు చట్టం ధరఖాస్తుదారుడు గ్రామం లోకి వెళ్తే చంపేస్తామంటూ బెదిరింపులు వస్తున్నాయి.ఒకవేళ సదరు ధరఖాస్తు దారుడికి ఏదైనా జరిగితే దానికి పూర్తిబాధ్యత సదరు పౌరసమాచార అధికారి,సంఘమిత్ర నే కారణం అని ధరఖాస్తుదారుడు గతం లోనే పోలీసులకు పిర్యాదు చేయడం జరిగింది.ఐతే ఈ అసంపూర్తి సమాచారం పై మొదటి అప్పీల్లేట్ డి.ఆర్.డి.ఎ అధికారులకు పంపగా వారు స్పందించి వెంటనే ధరఖాస్తు దారుడు అడిగిన సమాచారం ఇవ్వాలని పౌరసమాచార అధికారికి,ధరఖాస్తు దారుడికి ప్రోసీడింగ్ పంపడం జరిగింది.ఐతే సదరు పౌరసమాచార అధికారి ధరఖాస్తు దారుడిపైకి రౌడీమూకలను ఎక్కడ ఉసిగొల్పుతాడో అనిభయపడుచున్నారు.ఈ సమాచార హక్కు చట్టం ధరఖాస్తు పై ధరఖాస్తు దారుడికి,అతని కుటుంబ సభ్యులకు ఏమైనా జరిగితే వెలుగు పౌరసమాచార అధికారి,సంఘమిత్ర లే బాద్యులని ధరఖాస్తుదారుడు తెలియజేశారు.

### మాజీ ఎమ్మెల్యే శ్రీదేవిని కలిసిన...

# ఎంపీపీ రామాంజనమ్మ



**తుగ్గలి మార్చి 28 సూర్య న్యూస్** తుగ్గలి మండల ఎంపీపీ గా ఎన్నికైన రాచపాటి రామాంజనమ్మ, వాలంటీర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమంతు కర్నూలు లో ఉన్న మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మని వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి గారిని స్వగృహానికి వెళ్లి శాలువాతో సన్మానించి గజమాల వేసి కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.సహకరించిన తుగ్గలి మండలం నాయకులకు, కార్యకర్తలకు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదమరిస్తే అంతే...!

**తిప్పారెడ్డిపల్లె వద్ద ప్రమాదకరంగా మారిన గుంత**

**రుద్రవరం మార్చి 28 సూర్య న్యూస్** మండలంలోని తిప్పారెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఉన్న ప్రధాన రహదారి వద్ద ప్రమాదకరంగా గుంత ఏర్పడింది బాట సారులు , పిల్లలు,



వ్యవసాయ కూలీలు ఇక్కడ నిత్యం వస్తు పోతూ ఉంటారు . ఇదే క్రమంలో ప్రయాణికులు ఆదమరచి వెళితే అంతే సంగతులు అని గ్రామస్తులు అంటున్నారు.రుద్రవరం నుంచి ఆళ్లగడ్డ కు వెళ్లే ప్రధాన రహదారిలో గుంత ఏర్పడడంతో ప్రయాణికులు వాహనదారులు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్లు నాసిరకంగా పనులు చేయడంతో ఎక్కడపడితే అక్కడ గుంతలు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంత పడిన చోట ఎవరైనా అందులో పడి ప్రమాదాలకు గురికావాల్సి వస్తుందని వెంటనే అధికారులు గుంతను పూడ్చి వేయించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అగ్ని ప్రమాదంలో పశుగ్రాసం దగ్ధం

**అగ్ని ప్రమాదంలో కాలుతున్న పశుగ్రాసం, మంటలను ఆర్పుతున్న గ్రామస్తులు**

**రుద్రవరం మార్చి 28 సూర్య న్యూస్** మండలంలోని ఆలమూరు తిప్ప పై గురువారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో పశుగ్రాసం దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్థులు



వివరాల మేరకు నక్కల మునయ్య అనే రైతు తమ పశువులకు మేత కోసము పశుగ్రాసం కొనుగోలు చేసి నిల్వ ఉంచారన్నారు. ఇందులో 600 వరిగడ్డి కట్టలు, ట్రాక్టర్ జొన్న సోప్ప పశు వుల కోసం గడ్డివామి తయారుచేసి నిల్వ ఉంచారన్నారు. ఇది గిట్టని కొందరు వ్యక్తులు రాత్రి సమయంలో పశుగ్రాసానికి నిప్పు పెట్టారని దీంతో పశుగ్రాసమంతా బూడిద అయిందనిగ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతుకు పశుగ్రాసం కొనుగోలు చేసేందుకు అధికారులు ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.


### విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను

# ఘనంగా నిర్వహించండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మార్చి 28 సూర్య న్యూస్ :** జిల్లాలో విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉగాది ఉత్సవ వేడుకలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, డిఆర్ ఓ రాము నాయక్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తెలుగువారి ప్రతిష్టాత్మక పండుగ అయిన విశ్వావసు నామ ఉగాది ఉత్సవ






వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పండుగ రోజు పంచాంగ శ్రవణము, కవి సమ్మేళనము, పురస్కారాల ప్రధానము, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తెలుగుదనం ఉట్టిపడేలా ఆడిటోరియంను తీర్చిదిద్దడంతోపాటు, మామిడి తోరణాలు అరటి బోదెలు, రంగవల్లులు తదితర అలంకారాలను చేపట్టాలన్నారు. పంచాంగ శ్రవణానికి సంబంధించి మంచి కంఠ స్వరం గల పురోహితులను గుర్తించడంతోపాటు పూజకు అవసరమైన వస్తు సామాగ్రిని సమకూర్చుకోవాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మోహన్ ను ఆదేశించారు. తెలుగుదనం ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈఓ జనార్దన్ రెడ్డిని ఆదేశించారు. కవి సమ్మేళనం, అష్టావదానం ఆకట్టుకునేలా చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు, క్రీడలు, వైద్య, విద్య ఇతర సాంస్కృతిక రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన పురస్కార గ్రహీతలను గుర్తించి తీసుకురావాలని యువజన సంక్షేమ అధికారి, డీఈఓ లను కలెక్టర్ ఆదేశించారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి, తదితర అల్పాహార ఏర్పాట్లను చేయాలని డిఎస్ఓ ను సూచించారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులతో పాటు త్రాగునీటి సదుపాయం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డిని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం ఎవరు మిస్ కాకుండా ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులను ఆహ్వానించాలని నంద్యాల రూరల్, అర్బన్ తాసిల్దార్లను ఆదేశించారు.

# అగ్నిప్రమాదం లో మామిడి తోటదగ్ధం

**చౌడేపల్లి మార్చి 28సూర్య న్యూస్:** అగ్ని ప్రమాదం సంభవించడంతో మామిడి తోట దగ్ధమైన సంఘటన చౌడేపల్లి మండలం పెద్దలకుంట్ల గ్రామ సమీపంలో చోటుచేసుకుంది చౌడేపల్లి కి చెందిన కడియాల మహేష్ బాబు, తవడ హరిబాబు ల కు చెందిన మామిడి తోట వద్దగల గుట్టకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగి మామిడి తోట కంచ తోటలోని చెట్లు అగ్నికి




ఆహుతి అయ్యాయి దాదాపుగా వంద మామిడి చేతులు అగ్నిప్రమాదానికి గురైనాయి దాదాపుగా రెండు లక్షల 50 వేల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు. ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించడంతో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపు చేశారు. ఫైర్ సిబ్బంది సుబ్రహ్మణ్యం,లోకేష్, రెడ్డి కేశవ లు మంటలను అదుపు చేశారు.

# చట్టాలపై విస్తృత అవగాహన కలిగి ఉండాలి

**బాల్య వివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు...సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్**

**చిలమత్తూరు మార్చి 28సూర్య న్యూస్:** మండల పరిధిలో ని వడ్డి చెన్నెంపల్లిలో శుక్రవారం చట్టాలపై ప్రజలు కు విస్తృతస్థాయిలో అవగాహన సదస్సు హిందూపురం సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమం లో అయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి అంశం చట్టంతో ముడిపడి ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ జగన్నాథం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమణమూర్తి, ఏపీఎం సువర్ణ, ఏపీపీ ఇందాద్, ఏజీపీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి అంశం చట్టంతో ముడిపడి ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు వాటిపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా పిల్లల ప్రవర్తన పై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలన్నారు. రాజ్యాంగం ప్రకారం 18 ఏళ్ల లోపు అమ్మాయిలకు వివాహాలు చేయడం నిషేధం



అన్నారు. అలా ఎవరైనా వివాహాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. దీనికి తోడు చిన్న పిల్లలు, మహిళల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన తరమైన శిక్షలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ఎక్కడైనా అలాంటి అఘాయిత్యాలు చోటు చేసుకుంటే తప్పకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇకపోతే న్యాయవాదులను ఏర్పాటు చేసుకొని సమస్యను పరిష్కరించుకోలేని ప్రజలకు ఉచిత న్యాయ సహాయం పొందేందుకు కూడా అవకాశం ఉంటుందని తెలియజేశారు. దీనికి తోడు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. న్యాయస్థానాల పరిధిలో నిర్వహించే ఇలాంటి సదస్సులో ప్రజలు భాగస్వామ్యులు కావాలని సూచించారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపారు. అనంతరం న్యాయమూర్తి శ్రీధర్ ను మండల అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణమూర్తి, మురళి, రవిచంద్ర, ఈశ్వరప్ప, ఎస్సై మునీర్ అహ్మద్, లో క్ అదాలత్ సిబ్బంది హేమావతి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 29 మార్చి, 2025

## ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అధారిటీ వారిచే
# విద్యార్థులకు అవగాహన

**కొత్తపేట మార్చి 28 సూర్య న్యూస్:** ఎపి స్టేట్ లీగల్ సర్వీసెస్ అధారిటీ గుంటూరు,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అధారిటీ రాజమహేంద్రవరం వారి ఉత్తర్వులను అనుసరించి కొత్తపేట



లీగల్ సెల్ వారి ఆధ్వర్యంలో స్థానిక విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె పి రాజు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం కళాశాలలో ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫర్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్టు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కొత్తపేట లీగల్ సెల్ సీనియర్ న్యాయవాదులు అల్లు భాస్కరరావు (ప్యానల్ లాయర్), డి. బాల ప్రతాప్, కోర్టు సిబ్బంది నక్కా కృష్ణ, ఎం. సూర్య విచ్చేసి పోక్సో చట్టం గూర్చి విద్యార్థులకు వివరించారు.అలాగే వారు మాట్లాడుతూ మహిళల రక్షణ కు ప్రభుత్వం ఎప్పటికప్పుడు అనేక చట్టాలు చేస్తుందని వాటిలో ఫోక్సో యాక్టు అత్యంత కీలకమైనదని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అనేక సంఘటనలు ఎంతో బాధాకరమని అటువంటివి పునరావృతం కాకుండా మనమందరం కృషి చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశలో ఉన్న యువతకు స్వీయ రక్షణ ఎంతో అవసరమని వార తమ దృష్టిని చదువుపై కేంద్రీకరించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఉద్బోధించారు. తాత్కాలిక ఆకర్షణకు లోను కాకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని తద్వారా తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రస్తుత టెక్నాలజీ వినియోగంలో యువత అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని,అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు సంప్రదించవలసిన టోల్ ఫ్రీ నెంబర్లను విద్యార్థులకు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వీటిని వినియోగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పి రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రీనివాసులు, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ సిహెచ్ నాగరాణి, మహిళా అధ్యాపకులు ఏ. దీపిక దేవి, వి. నాగదీపిక, సిహెచ్ నాగ శ్రీలక్ష్మి ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 30న ఉగాది ఉత్సవ ఆహ్వానం

**హిందూపురం మార్చి 28 సూర్య న్యూస్** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ హిందూపురం వారి ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు ఉగాది పండుగను



పురస్కరించుకొని శ్రీ సరస్వతి విద్యా మందిరంలో విశ్వ వసునామ నూతన సంవత్సరం ఉగాదికి స్వాగతం పలుకుతూ ఉగాది ఉత్సవము నిర్వహించ బడుతుందని నిర్వాహకులు తెలిపారు, ఉత్సవంలో హిందూ బాంధవులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఆద్య సర సంగ్ చాళుక్ జి ప్రణయ్ ఉంటుంది ఈ కార్యక్రమానికి 10 నిమిషాల ముందే హాజరవ్వాలని అదేవిధంగా గణవేష్ ఉన్నవారు ధరించి రావాలని తెలిపారు. ఉగాదిని యుగానికి ప్రారంభమైన రోజుగా ,నూతన సంవత్సర ప్రారంభముగా ప్రాచీన కాలం నుండిప్రారంభించబడుతున్నది, అదేవిధంగా కాలగణన ఉగాదితోనే ప్రారంభమవుతున్నాయి, యదిష్టర శకం, విక్రమ శకం, శాలివాహన శకములన్నీ ఉగాది తోనే ప్రారంభమవుతున్నాయి, జాతీయ పున నిర్మాణ కార్యంలో సమాజ సంఘటన కొరకు తన యావత్ జీవితాన్ని సమర్పించిన సంఘ స్థాపకులు పరమ పూజ్య డాక్టర్ జి కేశవరావు బలి రాం హెగ్డే వార్ జన్మదినం కూడా ఉగాది రోజునే కావున మనమందరం ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అనంతపురం విభాగ్ కార్యవాహ జగదీష్ ప్రసాద్, స్థానిక బిజెపి సీనియర్ నాయకులు మేడి కుర్తి హరి తెలిపారు.

## అమ్మవారి వివిధ రకాల హక్కులకు వేలం పాట ద్వారా
# యాభై ఐదులక్షలు ఆదాయం

**చౌడేపల్లి మార్చి 28సూర్య న్యూస్:** మండలోని దిగువపల్లి గ్రామములో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ




దేవస్థానము నందు శుక్రవారము జరిగిన బహిరంగవేలముల యందు భక్తాదులు సమర్పించుకొను తలనీలాలు సేకరించుకొను హక్కును యాదగిరి, చిలకలూరి పేట వారు రూ. 24,60,000/-లకు, కొండ పైన క్లాక్ రూము సెల్ ఫోన్, లగేజీ మాత్రమే నిర్వహించుకొను హక్కును బాలాజి, భవాని నగర్ వారు రూ. 18,20,000/-లకు,పేపరు కవర్లు బ్యాగులు విక్రయించుకొను హక్కును ఆదిశేషులు, బోయకొండ క్రాస్ వారు రూ. 6,60,000/-లకు, పాదరక్షలు భద్రపరచుకొను హక్కును . రెడ్డెప్ప, ఆర్.ఆర్. కాలనీ వారు రూ. 2,40,000/-లకు, కొండ క్రింద తాత్కాలిక అంగళ్ళ నిర్వహణ హక్కు హక్కులను మల్లికార్జున, కొలింపల్లి వారు ఒక లక్షా డెబ్బై ఆరువేల రూపాయలు , కొండ క్రింద దేవస్థాన స్థలములో దిగువపల్లె-బండ్లపై దారిలో 65 సెంట్ల స్థలంలో స్థలం శుభ్రము చేసుకొని అందులో యాత్రికుల నిమిత్తం వ్యాపారము నిర్వహించుకొను హక్కును హరిబాబు, భవాని నగర్ వారు ఒక లక్షా యాభైవేల రూపాయలు హెచ్చు పాటదారులుగా పాటను దక్కించుకొన్నారు. సదరు బహిరంగవేలము వలన్ నేదూ దేవస్థానమునకు యాభై ఐదులక్షల ఆరువేల రూపాయలు లు ఆదాయము సమకూరినది. బహిరంగవేలము పర్యవేక్షణకు శ్రీ జీవ కారుణ్య అన్నదాన సమాజం,చిత్తూరు గ్రేడ్ -II కార్యనిర్వహణాధికారి తిమ్మారెడ్డి హాజరైనారు.

## ఎమర్జెన్సీ హాస్పిటల్ లో పలువురుని పరామర్శించిన
# జనసేన కమిటీ కో - ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి

**తూర్పుగోదావరి/ రాజానగరం మార్చి 28 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కానవరం గ్రామానికి చెందిన గంధం పెదకాపు అనారోగ్యంతో బాధపడుతూ కేశవ ఎమర్జెన్సీ





హాస్పిటల్ నందు చికిత్స చేయించుకుంటున్న విషయం తెలుసుకుని వారిని పలకరించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని కుటుంబసభ్యులతో మాట్లాడి మనోధైర్యం చెప్పడం జరిగింది. గాదరాడ గ్రామానికి చెందిన వల్లేపల్లి నూకరాజు వల్లేపల్లి చక్రమని గారు ఇటీవల ప్రమాదంలో గాయపడి కేశవ ఎమర్జెన్సీ హాస్పిటల్ నందు చికిత్స చేయించుకుంటున్న విషయం తెలుసుకుని వారిని పలకరించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని కుటుంబసభ్యులతో మాట్లాడి మనోధైర్యం చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీడు భూముల్లో ఉద్యాన పంటలు ప్రోత్సహించాలి

## రైతుల పెట్టుబడి తగ్గాలి....తలసరి ఆదాయం పెరగాలి...డ్రోన్ టెక్నాలజీ వినియోగం పెరగాలి

## డ్రిప్ ద్వారానే రసాయనిక ఎరువులు వినియోగించాలి:జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాలమార్చి 28 సూర్య న్యూస్ :** జిల్లాలో ఖరీఫ్ చివరలో 2 లక్షల ఎకరాల్లో మూడు నెలలు







సెనగ పంట సాగుకు మాత్రమే పరిమితమై మిగిలిన కాలాన్ని వృధాగా ఉంచుతున్న బీడు భూముల్లో ఉద్యాన పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో నాణ్యమైన ఉల్లి, మిర్చి, పసుపు పెంపకం కోసం హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వర్క్ షాప్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. హార్టికల్చర్ అధికారి నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, మార్క్ ఫెడ్ డిడి హరినాథ్ రెడ్డి, నాబార్డు డిడిఎం సుబ్బారెడ్డి, మహానంది హార్టికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు డా.ముత్యాలనాయుడు, కిషోర్ కుమార్, యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త బాలరాజు, ఐటిసి సంస్థ మేనేజర్ విష్ణువర్ధన్, డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి వెంకట్ గౌడ్, ఎఫ్పిఓలు, హార్టికల్చర్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల మండలాల్లో ఖరీఫ్ చివరిలో మూడు నెలలు మాత్రమే 2 లక్షల ఎకరాల్లో సెనగ పంట వేసి తర్వాతి 9 నెలల సమయమంతా బీడు భూములుగా వదిలేస్తున్నారని సంబంధిత భూముల్లో ఉద్యాన పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. సదరు మండలాల జీవన ప్రమాణాల కంటే ఇతర మండలాల తలసరి ఆదాయం ఎక్కువగా వుంటోందన్నారు. దీంతో రైతాంగంతో పాటు జిల్లా అభివృద్ధికి నష్టం వస్తుందని సంబంధిత భూముల్లో ఉద్యాన వాణిజ్య పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో 43 శాతం అభివృద్ధి వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారానే రంగాల పైనే ఆధారపడి ఉందని కలెక్టర్ తెలిపారు. అలాగే సర్వీసు విభాగం నుండి 39 శాతం, పరిశ్రమల నుండి 18 శాతం అభివృద్ధికిదోహదపడుతున్నాయన్నారు. ప్రధానంగా ఉద్యాన శాఖ నుండి 7వేల కోట్లు,పశు సంవర్ధక శాఖ నుండి మరో 7 వేల కోట్లు, వ్యవసాయ శాఖ నుండి 3 వేల కోట్లు, చేపల పెంపకం ద్వారా వెయ్యి కోట్లు వెరసి మొత్తం 17 వేల కోట్లు జిల్లాకు గ్రాస్ డొమెస్టిక్ ప్రోడక్ట్ గా ఆదాయం వస్తుందని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో 17 వేల కోట్ల నుండి 22 వేల కోట్ల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటూ రైతుల పెట్టుబడి తగ్గించి తలసరి ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఉద్యానవన పంటల పరంగా మామిడి, మిరప, పండ్లు జిల్లా అభివృద్ధికి తోడ్పడుతున్నాయని... అదే విధంగా పూల మొక్కల పెంపకానికి సంబంధించి 5 వేల ఎకరాల్లో చామంతి, వెయ్యి ఎకరాల్లో మల్లె, ఐదు వందల ఎకరాల్లో గులాబీ పంట వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎకరాకు 26 మెట్రిక్ టన్నుల అరటి దిగుబడి ఉంటే అదే బంచ్ ప్రొటెక్షన్ చేయడం ద్వారా ఎకరాకు 40 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. చిరుధాన్యాలు చక్కగా ప్రాసెసింగ్ చేసి బ్రాండింగ్ ఇవ్వడంతో పాటు మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పంటలకు అవసరానికి మించి యూరియా వెయ్యడం వల్ల భూసారం తగ్గి దిగుబడి తగ్గుతుందన్నారు. ఇందుకోసం డ్రిప్ ద్వారానే రసాయనిక ఎరువులు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సాయిల్ రేక్లమేషన్ చేయడం ద్వారా భూసారం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అవసరాన్ని మించి పంటకు నీరు ఇవ్వడం వల్ల భూమిలో ఉన్న మైక్రో న్యూట్రియెంట్స్ నిల్వ ఉండే అవకాశం ఉండదన్నారు. గతంలో దొరికిన మాదిరిగా కూలీలు దొరకడం లేదని అందుకు డ్రోన్స్ వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల జిల్లాలో 400 హెక్టార్లలో పామ్ఆయిల్ పంట వేయడం జరిగిందని అందుకు రైతులు కూడా పెద్ద ఎత్తున ముందుకు రావడం జరిగిందన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాల వల్ల తక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని అందుకు పోస్ట్ హార్వెస్టింగ్ ద్వారా చర్యలు చేసుకోవాలని, అందుకు ఖరీఫ్ లో ఉన్న పంటను నిల్వ చేసుకొని రబీలో అమ్మడం ద్వారా ఎక్కువ శాతం రాబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అందుకు నిల్వ, డ్రయింగ్, కోల్డ్ స్టోరేజ్ సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహానంది ఆలయంలో దేవునికి వాడిన పూల ద్వారా అగరబత్తీలు తయారు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో పండించిన పంటలకు వాల్యూ యాడ్ చేయడం, డ్రిప్ ఇరిగేషన్, పండ్ల తోటల పెంపకం విస్తృతంగా చేపడితే జిల్లా ముందంజలో ఉండే అవకాశం ఉంటుందన్నారు.జిల్లాలో సుమారుగా 4.5 లక్షల పశు సంపద ఉందని తద్వారా పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. భూములను ఖాళీగా ఉంచకుండా పశుగ్రాసాన్ని ఉత్పత్తి చేయాలన్నారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, రిజర్వాయర్లలో చేపల పెంపకాన్ని ముమ్మరంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు వివిధ యూనివర్సిటీల శాస్త్రవేత్తల పంట పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం మహానంది బనానా ఫార్మర్ సొసైటీ, బొల్లవరం ఫార్మర్ కమిటీ సభ్యులైన హుస్సేన్, అనురాధను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించారు.

## పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో కీలకమైన
# అన్ని రోడ్లను వెంటనే పూర్తి చేయాలి

**పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష**


**నాబార్డ్ నిధులు, పి.ఆర్. ప్లెయిన్ నిధులతో ప్రతిపాదనలు తయారుచేయాలి: ఎమ్మెల్యే బత్తుల**

**తూర్పుగోదావరి /రాజానగరం మార్చి 27 సూర్య న్యూస్:** కీలకమైన అన్ని రోడ్లను వెంటనే పూర్తి చేయాలని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బాలరామకృష్ణ



ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులతోఆయన పంచాయతీ రోడ్ల ప్రగతి సమీక్షిస్తూ ప్రారంభించిన అన్ని రోడ్లను పూర్తి చేయడం లో అలసత్వం వద్దని తెలిపారు. రాపాక రోడ్డు వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్య రోడ్లను నాబార్డ్ నిధులు, పి.ఆర్.ప్లెయిన్ నిధులతో ప్రతిపాదన చేయాలని తెలిపారు. దీర్ఘకాలికంగా పెండింగ్, గ్రామాల మధ్య కనెక్టివిటీ కి దోహదపడే రోడ్ల కు ప్రాధాన్యత ఇస్తామని ఆయన చెప్పారు. సీతానగరం- పురుషోత్తపట్నం రోడ్డు వల్ల రైతులు, యాత్రికులు, గ్రామాల ప్రజలకు సదుపాయం గా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కోటి - కూనవరం రోడ్డు పనిలో వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి రోడ్డు ను పూర్తి ఉపయోగం లోకి తేవాలని ఆయన ఆదేశించారు. గాదరాడ - కనుపూరు, గాదరాడ- నందరాడ రోడ్డు పనుల ప్రగతిని ఆయన సమీక్షించారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు,పంచాయత్ రాజ్ డి ఈ మరియు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కైలాస వాహన సేవలో...
# ఆదిదంపతులు





**శ్రీశైలం(దేవస్థానం) మార్చి 28 సూర్య న్యూస్ :** ఉగాది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామి అమ్మవార్లు కైలాస వాహన సేవలో ఆదిదంపతులు ఊరేగారు.ఈ సేవలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను కైలాస వాహనంపై ఆశీనులుగా చేయించి విశేష పూజాదికాలు జరిపించబడ్డాయి.తదుపరి గ్రామోత్సవం నిర్వహించబడింది. కైలాస వాహనంపై అధిరోహించిన స్వామి అమ్మవార్లను దర్శించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని సకల శుభాలు కలుగుతాయని చెప్పబడుతుంది.


**మహా దుర్గా అలంకారము:-** ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తికి మహా దుర్గా అలంకారము గ్రామోత్సవం జరిపించారు.అష్టభుజాలు గల ఈ దేవి శంఖం, చక్రం, గధ,పద్మం, త్రిశూలం, ఖడ్గం మొదలైన వాటిని ధరించి దర్శనమిచ్చారు.అదే విధంగా గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటుల వేషాలు, కేరళ చండిమేళం, కొమ్ము కొయ్య నృత్యం, ముంబాయి డోల్ దేశ్, విళక్కు, స్వాగత నృత్యం,వీరభద్ర డోలు, కుణిత, జాంజ్ పథక్, ( కర్ణాటక డోలు) కాళిక నృత్యం,జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, తప్పెటచిందు, బీరప్ప డోలు, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయడం జరిగింది.

## తెలుగు సాహితీకారుల్లో అగ్రగణ్యుడు సరస్వతీ పుత్ర పద్మశ్రీ మహాకవి
# పుట్టపర్తి నారాయణచార్యులు

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు మార్చి 28 సూర్య న్యూస్ :** తెలుగు సాహితీకారుల్లో అగ్రగణ్యుడు సరస్వతీ పుత్ర పద్మశ్రీ మహాకవి పుట్టపర్తి నారాయణచార్యులు అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం పుట్టపర్తి నారాయణాచార్యుల జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణాచార్యులు లక్ష్మీదేవి, శ్రీనివాసాచార్యులు అనే పుణ్య దంపతులకు 1914 మార్చి 28న అనంతపురం వద్ద గల చియ్యేడు అనే గ్రామంలో జన్మించారన్నారు. పుట్టపర్తిలో వీరి పూర్వీకులు నివసించడం చేత పుట్టపర్తి వీరి ఇంటి పేరు అయిందన్నారు... వీరు చిన్నతనంలోనే రామాయణ, భాగవత, భారత ఇతిహాసాలను ఔపోసన పట్టారన్నారు.. ఆయన 140 పైగా గ్రంథాలు రచించారన్నారు. అందులో నవలలు, నాటకాలు, కావ్యాలు, సాహిత్య విమర్శనము, చారిత్రక రచనలు మొదలైనవి ఉన్నాయన్నారు. సంగీతం, సాహిత్యం, నాట్యంలో సుప్రసిద్ధులైన పుట్టపర్తి 14 భాషలలో పాండిత్యం సంపాదించి





ఎన్నో నవలలు, నాటకాలు, కావ్యాలు రాసి సాహితీశిఖరంగా నిలిచారన్నారు. తెలుగులో పుట్టపర్తి నారాయణాచార్యులు రాసిన "శివ తాండవం" అతనికి ఎనలేని కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిపెట్టిందన్నారు... దీనిని అనేకమంది పండితులు ఆధునిక మహా కావ్యం గా అభివర్ణిస్తారన్నారు..విజయనగర రాజుల వేసవి రాజధాని అయిన పెనుగొండ దీనావస్థను గాంచి 12 సంవత్సరాల చిరు ప్రాయంలోనే 'పెనుగొండ లక్ష్మి' అనే పద్య కావ్యం వ్రాశారన్నారు.స్వామి శివానంద సరస్వతి వీరికి 'సరస్వతీ పుత్ర' అని బిరుదునిచ్చి సత్కరించారన్నారు. కేంద్ర ప్రభుత్వంతో పద్మశ్రీ బిరుదును 1972లో పొందారని జిల్లా కలెక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులను కీర్తించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వర్లు , సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, జలవనరుల శాఖ ఎస్ ఈ తదితరులు పాల్గొన్నారు.

# విక్టరీ చిల్డ్రన్స్ స్కూల్ విద్యార్థికి నవోదయం

**రైల్వే కోడూరు మార్చి 28 సూర్య న్యూస్:** జవహర్ నవోదయ ఎంట్రన్స్ ఫలితాలలో విజయ కీర్తన ఎగరవేసిన స్థానిక పగడాల పల్లెలోని విక్టరీ చిల్డ్రన్స్ స్కూల్ విద్యార్థి అహార



నివేదిక్. భారతి సునీల్ కుమార్ కుమారుడైనటువంటి అహార నివేదిక్ రాష్ట్రస్థాయిలో 100 కి 91 మార్కులు సాధించి జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకమైనటువంటి జవహర్ నవోదయ స్కూలు నందు ఆరవ తరగతికి సీట్ సాధించారు. ఈ సందర్భంగా వారిని విక్టరీ చిల్డ్రన్స్ స్కూల్ కరస్పాండెంట్ పద్మావతి మేడం మరియు సహచర ఉపాధ్యాయ బృందం అహర్ నివేదిక నీ అభినందించారు భవిష్యత్తులో ఇంకా బాగా చదివి జాతీయస్థాయిలో పేరు ప్రతిష్టలు సంపాదించాలని ఆశీర్వదించారు.

### బహుజన వర్గాలకు పాసుబుక్కులకు ఆన్లైన్ చేసి

# భూమి సరిహద్దులు చూపించాలి

**- కామ్రేడ్ పండు గోల మనీ**

**రైల్వే కోడూరు మార్చి 28 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే ఎం యు )ఓబులవారిపల్లి మండలం కార్యదర్శి కామ్రేడ్ మల్లిక వెంకటరమణ



ఆధ్వర్యంలో, అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం రెవిన్యూ తాసిల్దార్ శ్రీధర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండు గోల మణి, నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ ఎం జ రామయ్య హాజరైనారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉన్న తహసిల్దార్ మండలంలో గత ప్రభుత్వములో భూమి లేని నిరుపేద దళిత, గిరిజన, ముస్లిం మైనార్టీలకు పట్టా, పాస్ బుక్కులు ఇచ్చి ఇప్పటికీ ఐదు ,ఆరు సంవత్సరాలు గడుస్తున్నా ఆన్లైన్ చేసి భూమి సరిహద్దులు చూపించడంలో పూర్తిగా గత రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా భూమిలేని నిరుపేదలకు ఇచ్చిన పట్టా, పాసుబుక్కులకు ఆన్లైన్ చేసి భూమి సరిహద్దులు చూపించి ఆ నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని వారు తహసిల్దార్ శ్రీధర్ కి విజ్ఞప్తి చేశారు, లేనియెడల ఓబులవారిపల్లి మండలంలో ఏప్రిల్ రెండవ తేదీ నుండి భూమిలేని నిరుపేదల ను వారం రోజులు పాటు గుర్తించి ఏప్రిల్ 10వ తేదీ న పెద్ద ఎత్తున ఆకలి కేక పోరు బాట కార్యక్రమం రెవెన్యూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట చేపడతామనీ బి కే యం యు నేతలు తెలిపారు.

# అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

**మిర్యాలగూడ టౌన్ మార్చి 28 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలో ప్రకాష్ నగర్ 8వ వార్డు



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోతు చక్రీనాయక్ దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అమ్మ వారికి నూతన పట్టు వస్త్ర,కుంకుమ అలంకరణ సమర్పించడం జరిగింది. ప్రకాష్ నగర్ 8వ వార్డు, 9వ వార్డు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఎల్లవేళలా అమ్మవారి దీవెనలు, ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### టి.పి.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

### ఉగాది పర్వదినం పవిత్ర రంజాన్ పండగలకు

# నిత్యవసర సరుకులు పంపిణీ

**గుంతకల్లు మార్చి 28 సూర్య న్యూస్ :-** పట్టణం లోని పాత బస్టాండ్ లోని నూరాని మసీద్ పక్కన టి.పి.ఆర్ ట్రస్ట్ భవనము నందు ఉ 10 గంలకు ఉగాది పర్వదినం పవిత్ర



రంజాన్ మాసం పురస్కరించుకొని హిందూ ముస్లిం 125 కుటుంబాలకు ఉగాది కానుకలు మరియు రంజాన్ తోఫా తలారి పరుశురాముడు, శకుంతలమ్మ దంపతుల



చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. అనంతరం పరశురాముడు మాట్లాడుతూ మేమంతా ఇండియన్స్ ఒకే కుటుంబం హిందూ ముస్లిం భాయి భాయి అనే సోదర భావాన్ని ఐక్యతను చాటుతూ పట్టణ జిల్లా రాష్ట్ర ప్రజలు భారతదేశంలోని అందరూ ఇలాగే కలిసి మేలసి ఉండాలని కోరుతూ హిందూ ముస్లింల పవిత్ర పండగలను పురస్కరించుకొని బియ్యం, బ్యాళ్లు ,చక్కెర ,బెల్లం , వంట నూనె,రవ్వ, షామియా, నెయ్యి సరుకులు పంపిణీ చేయడం జరిగినది. మా వంతు సహకారం అందించినందుకు సంతోషిస్తూ సమాజం కోసం మా వంతు సేవలు చేయాలని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆశీస్సులతో 29-06-2011 సం పరశురాం ట్రస్ట్ స్థాపించి మానవసేవయే మాధవ సేవ నుంచి నిరుపేదలైన వారికి విద్య, వైద్యం ,ఉపాధి ,పెళ్లిళ్లు, లక్షల విలువలు చేసే స్థలాలు సచివాలయాలకు ఇవ్వడం ఉచిత కంటి గుండె ఎముకలకు స్కిన్ షుగర్ వ్యాధులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం దేవస్థానాలకు, మసీదులకు ,చేర్చిలకు సహకారం అందించటం స్కూలు గ్రామాలు దత్తకు తీసుకోవడం కరోనా విపత్తు టైములో అన్నదానాలు అత్యవసర సరుకులు పంపిణీ చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో నూరాని మసీద్ రహంతుల్లా ,లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ అర్చకులు చెన్నకేశవ స్వామి,లాయర్ అరిఫ్ ,రెండో వార్డ్ కౌన్సిలర్ మేహ్రూ నీబి,బిల్వ మస్తాన్,తలారి రాజశేఖర్, ఇంజనీర్ శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థా నం కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శంకర్,మురారి,ఓంశాంతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెయిన్బో స్కూల్ 8 వార్షికోత్సవ వేడుకలు

**సంస్కృతి కార్యక్రమాలు చిన్నారుల విలువలు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడమే లక్ష్యం : కరస్పాండెంట్ గోవిందరెడ్డి వెల్లడి**

**పెద్దకడబూరు మార్చి 28 సూర్య న్యూస్** విలువలు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడమే రేయిన్ బో



ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల లక్ష్యమని కరస్పాండెంట్ గోవిందరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామంలోని రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల 8వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ముఖ్య అతిథులు టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు నరవ శశిరేఖ, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ బూత్ కమిటీ తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల ప్రెసిడెంట్ రంగారెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గోవిందరెడ్డి మాట్లాడుతూ విద్యాపరంగా వెనకబడిన పెద్దకడబూరు గ్రామంలో 2017 సంవత్సరం జూన్ నెలలో పేద విద్యార్థులకు విలువలు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించేందుకు ప్రారంభించిన రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలకు మీ హృదయాలలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు విద్యను మరింత సృజనాత్మకంగా కొత్త పద్ధతిలో కష్టమైన పాఠ్యాంశాలను సైతం ఇష్టపూర్వకంగా నేర్చుకోవాలనే తపనతోనే రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల పుట్టిందని గుర్తు చేశారు. 2017 సంవత్సరంలో



120 మంది విద్యార్థులతో ప్రారంభమైన రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల నేడు 1100 మంది విద్యార్థులతో పెద్దకడబూరు మండలంలో మీ అందరి ఆదరాభిమానాలతో ఓ చరిత్ర సృష్టించిందన్నారు. అదేవిధంగా 8 మంది ఉపాధ్యాయులతో ప్రారంభించి నేడు 52 మంది ఉపాధ్యాయులతో ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల అని స్పష్టం చేశారు. రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో పెద్దకడబూరు విద్యార్థులే కాకుండా చుట్టు పక్కల గ్రామాలైన కంబళదిన్నె, జాలవాడి, దొడ్డిమేకల, కల్లుకుంట, బాపురం, చిన్నతుంబళం, చిన్నకడబూరు, రంగాపురం, కపటి గ్రామాల నుండి కూడా విద్యార్థులు అడ్మిషన్ పొంది విద్యనభ్యసిస్తున్నారని, దీనికి కారణం తల్లిదండ్రులు రేయిన్ బో పాఠశాలపై ఉంచిన నమ్మకమేనని తెలిపారు. ఎక్కడ లేనివిధంగా రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలకు విశాలమైన క్రీడా మైదానం కలదని, విలువలతో కూడిన విద్యతోపాటు క్రీడల్లో రాణించడానికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో డిజిటల్ బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన గావించడమే లక్ష్యంగా పని చేస్తామని, దీనికి అందరి ప్రోత్సాహం కావాలని కోరారు.

**దిన దినాభివృద్ధి చెందడం అభినందనీయం:-** పెద్దకడబూరు



లో రెయిన్బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల దిన దినాభివృద్ధి చెందడం అభినందనీయమని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు నరవ శశిరేఖ, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ బూత్ కమిటీ తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతమైన పెద్దకడబూరులో రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేసి అనేక ఆటుపోట్లను ఎదుర్కొని గొప్ప విద్యాసంస్థగా మారడానికి కృషి చేస్తున్న కరస్పాండెంట్ గోవిందరెడ్డి, ఉపాధ్యాయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఇక్కడ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు చక్కగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. అనంతరం ఇటీవల రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులు శివ, షోహత్ అలి, అమ్రేష్, కేపీ నరసింహులు, వినోద్ లకు, జిల్లాస్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ చాటిను బీఆర్ నవీన్ లకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు.

### వ్యవసాయ కళాశాల లో పుట్టపర్తి నారాయణచార్యులు

# జన్మదిన వేడుకలు

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి 28 సూర్య న్యూస్:** ఆచార్య ఎన్ జి రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో గల రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల లో పుట్టపర్తి



నారాయణచార్యులు జన్మదిన వేడుకలు అసోసియేట్ డీన్ ఇంచార్జ్ డాక్టర్ ఉషారాణి ఆధ్యర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈయన సాహిత్య సంగీత రంగాలలో విశేష సేవలందిచారని, పద్మశ్రీ పురస్కారం తో పాటు వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందారని తెలిపారు. ఆయన సేవలు ఆయన జయంతి సందర్భంగా మరోసారి గుర్తుచేసుకోవాలని అన్నారు. ఈ వేడుకలో అధ్యాపక సిబ్బంది డా.వసంత భాను,డా. విజయకృష్ణ, డా.దక్షిణ మూర్తి, డా.శేఖర్, డా. శ్రీనివాస్, డా.గంగాధర్, డా.అనూష, డా. సునీత, డా. ఉజ్వలారాణి, డా.సంతోష్, డా.చిన్ని తో పాటు ఏఓ మోహన్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

### గుర్తుతెలియని యువకుడు

# రైలు కింద పడి మృతి



**సోమందేపల్లి మార్చి 27 సూర్య న్యూస్** మండలం లో చాకర్లపల్లి రైల్వేస్టేషన్ ప్రాంతంలోని రంగేపల్లి చాకర్లపల్లి మధ్యలో గేట్ సమీపంలో శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయంలో గుర్తు తెలియని యువకుడు మృతిచెందాడు. పూర్తి వివరాలు రైల్వే పోలీసులు తెలపాల్సి ఉంది.

# కష్టం ఉన్న ప్రతి చోట కంబాల సాయం

**పలు గ్రామాలలో కష్టాలతో బాధపడుతున్న పలువురిని**

**పరామర్శించిన బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు**

**45,000 రూపాయలు ఆర్థిక సహాయం**

**తూర్పుగోదావరి/ గోకవరం మార్చి 28 సూర్య న్యూస్:** ఏ గ్రామంలోనైనా కష్టం ఉన్నచోట కంబాలసాయం తప్పకుండా ఉంటుందని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం రాత్రి గోకవరం మండలంలోని పలు గ్రామాలలో కష్టాలతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి, 45,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. గోకవరంలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన కొల్లి వెంకటరమణ భార్య సరోజినీకి బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అవి పక్షవాతం వచ్చింది. ఆమెను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వైద్య ఖర్చులకు 5,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. గోకవరం కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కోరుకొండ బీజేపీ నాయకులు గణపతి అతని తండ్రిని పరామర్శించి 5,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. అలాగే మండలంలోని గంగంపాలెం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు మళ్ళ అదిశేషు అతని కూతురు ధనుషా లక్ష్మి బైక్ పై వెళ్తుండగా ప్రమాదం జరిగి కాలు విరిగింది. అ చిన్నారిని పరామర్శించి, 5,000 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామంలోని సీతా







సత్తిబాబుకు లివర్ క్యాన్సర్ వచ్చింది. మన్నేపల్లి పోలయ్యకి రెండు కిడ్నీలు పాడైపోయాయి. ఇరువురిని పరామర్శించి వైద్య ఖర్చులకు ఒక్కొక్కరికి 10,000 వేలు రూపాయలు చొప్పున 20,000 వేలు రూపాయలు ఆర్థిక సాయం చేశారు. అలాగే ఠాగూర్ పాలెం గ్రామానికి చెందిన కాకి కామేశ్వర్, రాజ్యలక్ష్మి దంపతుల కుమార్తె పుట్టుక నుంచి మంచానికే పరిమితం అవింది. అమ్మాయిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి, ప్రతి నెల ఉచితంగా 25 కేజీలు బియ్యం పంపిణీ చేస్తామన్నారు. అదే గ్రామానికి చెందిన కొండపల్లి భీమరాజు నాగలక్ష్మి, కూతురు అచ్యుత కంటి సమస్యతో బాధపడుతుంది. ఆ చిన్నారిని పరామర్శించి, వైద్య ఖర్చులకు 5,000 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, పచ్చారి నరసింహమూర్తి, కంబాల త్రిమూర్తులు, నాగ రమేష్, వీరాంజలి, మహిపాల్ పాండు, ఆయా గ్రామాల గ్రామస్తులు లోవరాజు, అరిసేపు వీర్రాజు, సూరిబాబు, దొరబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### మలబార్ గోల్డ్ & డైమండ్స్ షోరూంను...

# ప్రారంభించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల మార్చి28 సూర్య న్యూస్ :** పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్



%ఆ% డైమండ్స్ షోరూమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఆభరణాల వ్యాపారిగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ %ఆ% డైమండ్స్, తమ కొత్త షోరూమును నంద్యాల శ్రీనివాస్ నగర్ లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు . 3,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో అద్భుతంగా తీర్చిదిద్దిన ఈ కొత్త షోరూమ్, విభిన్న డిజైన్లు మరియు శైలులతో తయారుచేసిన అద్భుతమైన ఆభరణాల సేకరణలను అందిస్తూ, వినియోగదారులకు అంతర్జాతీయ స్థాయి షాపింగ్ అనుభూతిని అందిస్తుందని ఈ శుభసందర్భంగా 06వ ఏప్రిల్ 2025 తేదీ వరకు, ప్రత్యేక



ఆఫర్లు అందిస్తుందని వినియోగదారులు చేసిన ప్రతి కొనుగోలుపై, బంగారం బరువుకు సరిసమానమైన వెండి నాణెం ఉచితంగా అందుకుంటారన్నారు షరతులు వర్తిస్తాయన్నారు. భారతదేశంలో తమ ఉనికిని మరింత విస్తరించాలనే మలబార్ ప్రణాళికలకు అనుగుణంగా ప్రారంభించబడిన ఈ కొత్త షోరూమ్, తమ ప్రస్థానంలో మరొక ముందడుగును వేసిందన్నారు నంద్యాలలో ప్రారంభించిన ఈ షోరూమ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మలబార్ బ్రాండ్ యొక్క 18 వ అవుట్లెట్, మరియు ఈ ప్రాంతంలో మలబార్ ఉనికిని మరియు నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తుందనే మంత్రి ఫరూక్ తెలిపారు . అనంతరం వినియోగదారులు కొనుగోలు చేసిన బంగారు ఆభరణాలను మంత్రి ఫరూక్



చేతుల మీదుగా కొనుగోలుదారులకు అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మేనేజ్మెంట్ & టీమ్ సభ్యులు, శ్రీ సిరాజ్ పికె , రిటైల్ హెడ్ రెస్ట్ అఫ్ ఇండియా మలబార్ గోల్డ్ & డైమండ్స్ నిఖిల్ చంద్రన్ , ఆంధ్రప్రదేశ్ జోనల్ హెడ్ మలబార్ గోల్డ్ & డైమండ్స్ ఫయిజ్ , మలబార్ గోల్డ్ & డైమండ్స్ కర్నూల్ షోరూం హెడ్ మాయిాజ్ , మలబార్ గోల్డ్ & డైమండ్స్ నంద్యాల షోరూం హెడ్ వినియోగదారులు మరియు శ్రేయోభిలాషులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు

### దళిత మాల ప్రకాష్ పై క్రిమినల్ కేసు పెడతానట్టు

# పంచాయతీ కార్యదర్శి బెదిరింపులు..!

అందుకు నిరసనగా కేవీపీఎస్ వ్యవసాయ కార్మిక సంఘాల ధర్నా

శ్రీ సత్యసాయి బ్యూరో మార్చి 28 సూర్య న్యూస్ : గ్రామ పంచాయతీ కార్యదర్శి రామాంజినేయులు, బాలాజీ నగర్ లో మురుగు నీరు తొలగింపు విషయంలో నిర్లక్ష్యపు





సమాధానం , కాలనీ వాసుడు ఫిర్యాదు దారుడు మాల ప్రకాష్ అను దళితున్ని క్రిమినల్ కేసు పెడతానని ,కవరేజ్ చేసే విలేఖరుల అంతు చూస్తానని బెదిరించిన వైఖరి ని నిరసిస్తూ గ్రామపంచాయతీ కార్యాలయంలో డిపిఓ ఉన్నారన్న విషయం తెలుసుకున్న కేవీపీఎస్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకొని వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నం చేయగా స్పందించక పోవడంతో కేవీపీఎస్ మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాలనీ వాసి మాల ప్రకాష్ అనే వ్యక్తి మురుగు నీరు సమస్య పరిష్కారం కోసం ఫిర్యాదు చేశారు. వీటి పరిష్కారం కోసం విచారణకు వచ్చిన పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు పరిష్కారం చేయకుండా దౌర్జన్యంగా మాట్లాడుతూ మీపై క్రిమినల్ కేసులు పెడతా నీ అంతు చూస్తా అంటూ కాలనీవాసి మాల ప్రకాష్ పై బెదిరింపులకు పాల్పడ్డారు.వార్త ను కవరేజ్ కోసం వచ్చిన మీడియా ప్రతినిధి ఈనాడు ఆంజనేయులు గారి మీద కూడా దురుసుగా ప్రవర్తించారు. అదేవిధంగా మురుగు నీరు ఎక్కడికి పంపాలో ఏ విధంగా పంపాలో మీరే పరిష్కారం చేయండి అని మాల ప్రకాష్ మరియు ఈనాడు ఆంజనేయులును నిర్లక్ష్యంగా మాట్లాడి అవమానాలకు గురి చేశారు. గతంలో కూడా ద్వారకామాయి నగర్ లో మురుగునీరు తొలగింపు విషయంలో ఇదేవిధంగా ప్రవర్తించి ప్రజా సంఘాల నాయకులు 6 మంది మీద అక్రమ కేసులు బనాయించి జైళ్ల పాలు చేసి తన అధికార పెత్తనాన్ని కొనసాగించారు. పంచాయతీ కార్యదర్శి ప్రజల మీద తన అహంకార పెత్తనం దురుసుతనాన్ని ప్రదర్శించి పైశాచిక ఆనందం పొందుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు పై ఇప్పటికే అనేక వార్తా పత్రికలలో కథనాలు కూడా వస్తున్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులకు తొత్తుగా పని చేస్తు స్థానిక నాయకులు , హిందూపురం ప్రజా ప్రజా ప్రతినిధి తన సామజిక తరగతి అని బహిరంగంగా చెప్పుకొని తన పబ్బం గడుపుకుంటున్నాడని డీపీఓ చెప్పారు. అనంతరం బాలాజీ నగర్ మురుగు నీరు తొలగించాలని , దళితున్ని అవమానపరిచినందుకు శాఖా పరమైన చర్యలతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అప్పటివరకు పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ రాతపూర్వకంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన డీపీఓ సమతా మాట్లాడుతూ మురుగు నీరు తాత్కాలికంగా తొలగించి , పంచాయతీ ఇంజనీర్లను పంపించి శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.కార్యదర్శి ప్రవర్తించిన తీరు పై పత్రికల్లో వచ్చిన కథనాలు , వినతులు ఆధారంగా మెమో ఇచ్చి తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బాలాజీ నగర్ కాలనీ వాసులకు మరియు దళితులకు న్యాయమైన పరిష్కారం కాకపోతే 15 రోజులు తర్వాత నిరసన కార్యక్రమం కొనసాగిస్తామని డిపిఒకు ప్రజా సంఘాల నాయకులు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న , కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య , ఆవాజ్ మండల నాయకులు బాబు , భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగభూషణ , మండల నాయకులు రవి, కల్లు గీత కార్మిక సంఘం మండల నాయకులు కల్లు కిష్టప్ప , కెవిపిఎస్ మండల నాయకులు గోవిందప్ప , బాలాజీ నగర్ కాలనీవాసులు ప్రకాష్ , కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఓబీ లో రికార్డ్ తిరగరాసిన పీకేఓసి-2

వరుసగా గత నాలుగు ఏండ్ల నుండి బెస్ట్...పెర్ఫామెన్స్ అవార్డు అందుకుంటున్న గని

ఏదో ఏదాది కూడా అవార్డు అందుకోనున్న మైన్

ప్రత్యేక అభినందనలు తెలిపిన సి.అండ్ ఎం.డి బలరాం

మణుగూరు మార్చి 28 సూర్య న్యూస్: ప్రకాశం ఖని ఓసి 2 గని ఓ.బీలో రికార్డ్ సృష్టించింది. గురువారం ఒక్క రోజులో లక్ష నాలుగు వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీసి పీకే ఓసి-2గని మరోసారి సత్తా చాటింది. సాధారణంగా మూడు షిఫ్టులలో కలిపి రోజువారీ టార్గెట్ 62,000 క్యూబిక్ మీటర్లు ఉండగా గురువారం ఒక్కరోజు 22.5 గంటలలో(1,04,000)లక్ష నాలుగు వేల క్యూబిక్ మీటర్ల ఓబీ తీసిన మైన్ గా పీకే ఓసి 2 ఘనత సాధించింది. పీకే ఓసి 2 తన రికార్డును తానే బద్దలు కొట్టింది. 30.03.2021 రోజున 1,01,000 క్యూబిక్ మీటర్ల ఓబీ తీసి రికార్డ్ సృష్టించగా ఇప్పుడు గురువారం రోజున 1,04,000 క్యూబిక్ మీటర్ల ఓబీ తీసి తన



పేరు మీదున్న రికార్డును బ్రేక్ చేసింది. 2020-21 ,2021-22, 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల లో ప్రతి సింగరేణి దే డిసెంబర్ 23 న యాంత్రిక సామర్థ్య వినియోగం లో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును పీకే ఓసి 2 అందుకుంది. ఈ ఏడాది కూడా 2024-25 ఆర్థిక సంవత్సరం లో మరోసారి బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును అందుకోనుంది.అత్యధిక ఓబీ రావడంతో సింగరేణి సీ అండ్ ఎండి బలరాం అధికారులను, కార్మికులను, యూనియన్ ప్రతినిధులను అభినందించారు. సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వీ. సూర్యనారాయణ, డైరెక్టర్ పీ.పీ కే. వెంకటేశ్వర్లు,మణుగూరు ఏరియా జీఎం రాంచందర్ , అధికారులను, కార్మికులను, యూనియన్ ప్రతినిధులను అభినందించారు.ప్రత్యేకంగా పీకే ఓసి 2 ప్రాజెక్ట్ ఆఫీసర్ లక్ష్మీపతి గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు.


## వడగాలులు వీస్తున్నాయి జాగ్రత్త

ఎన్టీఆర్ బ్యూరో మార్చి28 సూర్య న్యూస్ జిల్లాలో పలు మండలాల్లో అధిక ఉష్ణోగ్రతలతో పాటు వడగాలులు వీస్తున్నాయని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. వడగాలులకు గురవ్వకుండా ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని కోరుతూ ఈ మేరకు తమ ఎక్కు ఖాతా ద్వారా ఆరంజ్ అలర్ట్ జారీ చేసింది. శుక్రవారం చంద్రర్లపాడు 43.3, గంపలగూడెం 42.3, మైలవరం 43.1, నందిగామ 43.4, రెడ్డిగూడెం 42.2, వీరులపాడు 43.7, విస్సన్నపేట 41.6, విజయవాడ అర్బన్ %౦% రూరల్ 42.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లుగా విపత్తుల నిర్వహణ సంస్థ తెలియజేసింది.

# ఘనంగా జరిగిన బడేరాత్ వేడుకలు

రాత్రంతా బడేరాత్ తో జాగారణ చేసిన ముస్లిం యువకులు

హొళగుంద మార్చి 28 సూర్య న్యూస్: హొళగుంద లో అహలే హదీస్, అహలేసున్నతుల్ జమాత్, తబిలిక్, రాజా నగర్ దూదేకుల మసీదులలో బడేరాత్ (నాలుగో జాగరణ రాత్రి) లను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. బడేరాత్ సందర్భంగా ముస్లిం సోదరులు, మహిళలు, చిన్నారులు సైతం రాత్రంతా నమాజులు చేసి పవిత్ర దైవ గ్రంథం ఖురాన్ ను పఠించారు. ఆయా మసీదులలో మౌల్వీలు రంజాన్ మాసం పవిత్రత, ఖురాన్ గొప్పతనం, దైవ ప్రవక్త శాంతి సందేశాన్ని చదివి వినిపించారు.ముస్లిం సోదరులు అధికంగా పేద ప్రజలకు దానధర్మాలు చేసి ఆదుకోవాలని,అదే పెద్ద పుణ్యఫలం అని ప్రవచించారు.శాలి మసీద్, రాజా నగర్,తబ్లిక్ మసీదులను,మసీద్ కమిటీ నిర్వాహకులు రంగురంగుల విద్యుత్ దీపాలతో మసీదులను అలంకరించారు. బడేరాత్ సందర్భంగా మసీదు కమిటీ నిర్వాహకులు స్వీట్లు,జిలేబీలు,లడ్డూలు, పాయసం,ఫ్రీట్లను పంపిణీ చేశారు. సంవత్సరం పొడవునా జరిగిన లెక్క పత్రాలను మసీదులలోని మొత్తం జమాత్ కు చదివి వినిపిం చారు. అలాగే మౌల్వీలు,మౌజన్ల జీతభత్యాలను,కొత్త దుస్తులను కమిటీ ద్వారా అందించి అభినందించారు. ప్రపంచ మానవాళి ఆయురారోగ్యం, వర్షం, ప్రపంచ శాంతి కోసం ప్రార్థన చేశారు. బడే రాత్రులలో మసీదు ముతవల్లీలు,మౌల్వీలు,





మౌజంలు, సోదరీ ,సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బడేరాత్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా ఆచరించారు.ఈ బడేరాత్ వేడుకలలో శాలి మసీదు హాఫీస్ టిప్పు సుల్తాన్, ముతవల్లి శాలి ఫక్రు సాబ్, శాలి ఫజల్ సాబ్,మచ్చావలి,ఖాజా,ముస్తాక్ షబ్బీర్, మౌజన్ ఖాసిం వలి సాబ్ ,టీచర్ ఫక్రుద్దీన్, గాజుల హొన్నూర్ వలి,గిర్రెట్టి బక్షి సాబ్, పెద్ద మసీదు ముతవల్లి వాహీద్, సొహెబ్ నజీర్, మిట్ట పలవ్ అబ్దుల్లా, హానికట్ బాషా సాబ్, బస్టాండ్ మసీదు ముత్తవల్లి ఉస్తాద్ షబ్బీర్ సాబ్, షఫీ ఉల్లా, అబ్దుల్ సుభాన్, ఈసా ,రఫీద్, ప్రెస్ అమీర్ సాబ్, మస్జిదే అక్సా ముతవల్లి బక్షి సాబ్, సాదిక్, రజాక్ సాబ్, తబ్లిక్ మసీదు పెద్దలు డాక్టర్ ఖాసింసాబ్, జప్రుల ,షఫీ, నూరుల్లా, మరియు ఈబీసీ కాలని అహ్లే హదీస్ మసీదు సాదీ భాష, సాదీ ఉర్సాన్, దూదేకుల మసీదు పెద్దలు కబీర్ సబ్ కరూర్ పీరన్న ఖాజా సాబ్ షేక్షావలి చినిగిసాబ్ తదితర ముస్లిం మత పెద్దలు సోదరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుడికి స్నేహితుల ఆపన్న హస్తం

చిన్న నాటి మిత్రుడికి అండగా పూర్వ విద్యార్థులు, స్నేహితులు

హొళగుంద మార్చి 28 సూర్య న్యూస్: తమతోపాటు కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని తోటి మిత్రులు,



స్నేహితులు ఆపదలో ఉండి ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న ఓ మిత్రుడికి తగిన మిత్రులందరికీ కలిసి ఆయనకు రూ.41వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తనకు మేమున్నామన్న భరోసాను కల్పించారు. వివరాల్లోకి వెళితే... హొళగుంద మండలం లోని మార్లమడికి గ్రామానికి చెందిన రామాంజి క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న 2006 బ్యాచ్ మిత్రులు కలిసి ఇచ్చిన నగదును శుక్రవారం కర్నూల్లోని అస్పత్రిలో పెద్దహ్యాట మల్లయ్య,చిన్న మల్లయ్య, తిమ్మారెడ్డి, సుధా, ద్యావన్న తో పాటు కలిసి రామాంజి కుటుంబ సభ్యులకు రూ.41000 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. డాక్టర్ తో మాట్లాడి రామాంజి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. మిత్రుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దీంతో బాధితుడు రామాంజి భార్య తమకు ఆపన్న హస్తాన్ని అందించిన స్నేహితులకు రుణపడి ఉంటానని అన్నారు.

### ఇండియన్ బ్యాంకు మచిలీపట్నం శాఖను

## ప్రారంభించిన జిల్లా - కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం మార్చి 28 సూర్య న్యూస్: ఇండియన్ బ్యాంక్ చిలకలపూడి శాఖను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ సెంటర్ వద్ద ఇండియన్ బ్యాంక్ చిలకల పూడి శాఖను ప్రారంభిం చిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయవాడ జోనల్ మేనేజర్ రాజేష్,డిప్యూటీ జోనల్ మేనేజర్ రామారావు,ఎల్డిఎం రవీంద్ర, రెడ్డి,చిలకలపూడి బ్రాంచ్ మేనేజర్ నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై ఉగాది దక్షిణోత్తరం

### ప్రత్యేక నృత్య ప్రదర్శన

విజయవాడ మార్చి 28 సూర్య న్యూస్ పరంపర ఫౌండేషన్, హైదరాబాద్ వారు ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలకు ఆలవాలమైన నృత్య కైంకర్యాలను గుడి సంబరాలు పేరిట గత పది సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ప్రముఖ దేవాలయాలలో ఏర్పాటు చేస్తున్నారు. ప్రాచీన కాలంలో భగవంతునికి జరుపు కైంకర్యాలలో నృత్య కైంకర్యం కూడా ఒకటిగా ఉండేది. దేశ్వర ప్రాంతాలకు చెందిన వివిధ నాట్య కళలలో సుప్రసిద్ధులైన కళాకారులచే భగవంతుని సన్నిధిలో నాట్య ప్రదర్శనను ఏర్పాటు చేయడం అంటే ప్రాచీన సంస్కృతిని, సనాతన ధర్మమును పరిరక్షణ చేసినట్లే. సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీతలు నిరుపమ & రాజేంద్ర ప్రదర్శించే రెండు నృత్య సంప్రదాయాల యొక్క అద్వితీయ సంగమంగా భరతనృత్యం, కథక్ అనే రెండు




శాస్త్రీయ నృత్య ప్రక్రియలను కలిపి దక్షిణోత్తరం కార్యక్రమం లో చూడవచ్చు.( దక్షిణోత్తరం పేరిట భరతనృత్యం, కథక్ నృత్య ప్రదర్శన జరుగుతుంది.) కేంద్ర సంగీత, నాటక అకాడమీ పురస్కార గ్రహీతలు,ప్రఖ్యాత కళాకారులు నిరుపమ & రాజేంద్ర ప్రధాన కళాకారులుగా అభినవ డాన్స్ కంపెనీ, బెంగళూరు ఈ ప్రత్యేక ప్రదర్శనను పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రదర్శిస్తున్నారు.దక్షిణోత్తరం అంటే దక్షిణ (దక్షిణ భారత) మరియు ఉత్తర (ఉత్తర భారత) సంప్రదాయాల యొక్క సామరస్యపూర్వకమైన కలయికను ప్రదర్శిస్తుంది. ప్రఖ్యాత గాంచిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో కొత్త గోపుర ప్రాంగణంలో కళావేదిక పై అమ్మవారి సన్నిధిలో వసంత నవరాత్రులు ప్రారంభం అవుతున్న ఉగాదినాడు ( మార్చి 30)సాయంత్రం ఆరు గంటలకు ప్రదర్శన ప్రారంభమవుతుందని ఆలయ ఈఓ కె. రామచంద్ర మోహన్ ప్రకటించారు.

## ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామి 5వ వార్షికోత్సవ వేడుకలు

భక్తులకు మహా అన్నదానం, స్వామి సేవలో వందలాదిగా భక్తులు

మచిలీపట్నం మార్చి 28 సూర్య న్యూస్: బంటుమిల్లి మండలం పెందుర్రు గ్రామంలో స్వయంభువుగా వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి 5 వ వార్షికోత్సవ వేడుకలు మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం వక్కపాటి అంజిబాబు, మాధురి దంపతులు వారి చిన్నారులు ప్రియ




రంజని, కీర్తి ప్రియ లతో కలిసి అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం కూడా జరిగింది. శ్రీమాన్ ఆసూరి రంగనాథ చార్యుల ( చిన్నారి స్వామి ) ఆధ్వర్యంలో వేద పండితులు పూజా కార్యక్రమం, హోమం నిర్వహించారు. అలాగే శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి ప్రాముఖ్యత ఆయన్ని పూజించడం వలన కలిగే అద్భుతమైన ఫలితాలు అని వివరించారు.

### సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న...


# ప్రచార జాతను జయప్రదం చేయండి

జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

చింతలపూడి మార్చి 28 సూర్య న్యూస్: భారతదేశంలో బ్యాంకుల జాతీకరణకు భూసంస్కరణ చట్టం తీసుకురావడంలో సిపిఐ విశేషంగా పోరాడిందని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార యాత్ర ఈనెల 23,న ఏలూరులో బయలుదేరిన ప్రచార యాత్ర రాత్రి శివాపురం లో ప్రవేశించి మల్లేశ్వరం ఎండపల్లి,రాఘవపురం,గణిజర్ల మీదుగా చింతలపూడి చేరింది. ఈరోజు ఉదయం చింతలపూడి పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రారంభమైన ప్రచార యాత్ర పట్టణంలో బోసు బొమ్మ సెంటర్ ఫైర్ స్టేషన్ సెంటర్ మీదుగా రేచర్ల ఎర్రగుంటపల్లి, మల్లాయగూడెం సమ్మేటివారిగూడెం, మీదుగా పాత చింతలపూడిలో ముగిసింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని ఇప్పటి కి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని శతవార్షికోత్స వము జరుపుకుంటున్న ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా సిపిఐ నిర్వహించిన పాత్ర కేంద్రంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. భారతదేశంలో బ్యాంకుల జాతీయకరణకు, భూసంస్కరణల చట్టం తీసుకురావడంలో సిపిఐ విశేషంగా పోరాడిందని భూసంస్కరణ చట్టం ద్వారా మిగులు భూములు లక్షలాది ఎకరాలు పేదలకు సాగుభూములుగా ఇళ్ల స్థలా



లుగా సాధించిన ఘనత సిపిఐ కి ఉందని2004 యూ పి ఏ -1 ప్రభుత్వం కమ్యూని స్టు పార్టీల మద్దతుతో సమాచార చట్టం మహాత్మా జాతీయ



గ్రామీణ ఉపాధి హామీ చట్టం, గిరిజనహక్కులచట్టం సాధించింది. 2014లో కేంద్రంలో ఎన్డీఏ ముసుగు లో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భారతదేశ భౌతిక వ్యవస్థకు తీవ్ర ప్రమాదం ఏర్పడిందని, న్యాయం స్వేచ్ఛ సమానత్వం వంటి గొప్ప లక్షణాలతో కూడిన రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి అందించారని,ప్రస్తుతం భారతదేశంలో స్వతంత్ర ఫలాలు కొంతమంది కార్పొరేటర్లు సొంతమయ్యాయని లౌకిక రాజ్యం ప్రమాదంలో ఉందని, లౌకిక రాజ్యాంగాన్ని కాపాడటం కోసం సిపిఐ నిరంతరం పోరాడుతుందని చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి నష్టపోయిన రైతాంగానికి 40 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, జిల్లాలో ఉన్న విఏఎస్ సభ్యులకు వ్యక్తిగతంగా చెల్లు పెంచుకునే అవకాశం ఇవ్వాలని చింతలపూడి ప్రాంతంలో ఉన్న బొగ్గు నిలవలను వెలికి తీసి ఈ ప్రాంతానిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రచార జాతాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచే వసంతరావు సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ నాగం అచ్యుత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి శివకుమార్, కోశాధికారి ఎం క్రాంతి కుమార్ ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ తోర్లపాటి రాజు,సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య సహాయ కార్యదర్శులు పుల్లూరి సోమశేఖర ఆచార్యులు, తుర్లపాటి బాబు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతా కృష్ణ, సిపిఐ నాయకులు జంగా రామచంద్రారెడ్డి ఎస్ కే కాలేశా, ఎస్ కే మస్తాన్,ఎస్కే జానీ, చేపల్లి శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు తక్కెలపాటి ప్రసాదరావు, తాడిగడప మాణిక్యాలరావు, ముఠా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# అభాగ్యలకు అన్న వితరణ కార్యక్రమం

**ధర్మవరం మార్చి 28 సూర్య న్యూస్** పట్టణం లోని రజిని ట్రస్టు /రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో పద్మని %ద% రాఘవేంద్ర సహకారం తో ధర్మవరం రైల్వే స్టేషన్






చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సమాజా సేవకులు కేత లోకేష్ మాట్లాడుతూ అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేశ్ పాల్గొనడ మైనది మన ఇంట్లో లో జరిగే ఫంక్షన్లకు కానీ .వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు.అన్నదానము రక్తదానంచేయాలనుకున్నవాళు 9391553146.9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని కన్నా వెంకటేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సమాజ సేవకులు కేతా లోకేష్, కన్నా వెంకటేశు,ఉదయ్ కుమారు, శంకర, ఆదిశేషు, తదితరులు పాల్గొని దాత పద్మని,రాఘవేంద్ర కృతజ్ఞతలు తెలియజేయడమైనది.

## యువ నాయకత్వ శిక్షణా కార్యక్రమం మరియు

# ఉద్యోగ అవకాశాల శిబిరము

**ప్రకాశం మార్చి 28సూర్య న్యూస్ :** ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 31 నుండి ఏప్రిల్ 5 వరకు వానప్రస్థ ఆశ్రమం భువనగిరి తెలంగాణ నందు



యువ నాయకత్వ శిక్షణా శిబిరం ఉద్యోగ అవకాశాల శిబిరం చైతన్య కిషోర్ ఆధ్వర్యంలోనిర్వహిస్తున్నట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ టీచర్ బిఎస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు శిక్షణ తరగతులకు 18 నుండి 35 సంవత్సరముల వయసుగల యువతి యువకులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు మీ ఇంటి వద్దనే ఉద్యోగ అవకాశాల శిబిరం ఏర్పాటు, ఆరోగ్య నిర్వహణ, దృష్టిని పదునుపెట్టడం, భావోద్వేగబుద్ధి, లక్ష్యసాధన, నాయకత్వ నైపుణ్యాలు, సమయ నిర్వహణ, అద్భుతమైన కమ్యూనికేషన్స్ నైపుణ్యాలు, బలహీనతలు మరియు బలాలను కనుగొనుట, ఉచిత గృహ పాలన శిక్షణ కార్యక్రమము వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు మీ భవిష్యత్తును మలుచుకునే సువర్ణ అవకాశాలు ఉచిత శిక్షణ పొందడానికి మరియు మీ కోసం ఉన్న ఉద్యోగ అవకాశాలను ఉపయోగించుకోవడానికి హాజరవ్వాలని బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు కోరారు వివరాలకు 91604 05397, 99890 98189 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## హంద్రీనీవా ద్వారా సాగునీటి

# సమస్యను పరిష్కరించండి

**గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ నిర్మించాలి**

**హంద్రీనీవా పెండింగ్ పనులు పూర్తి చేసి పంట కాల్వల నిర్మాణం చేపట్టాలి:సిపిఎం**

**దేవనకొండ మార్చి 28సూర్య న్యూస్ :** అన్నీ ఉన్న అంగట్లో శని అన్నట్లు దేవనకొండ మండలానికి విస్తారంగా సాగునీటి అవకాశాలున్న పాలకుల నిర్లక్ష్యంతో సాగు నీటి




వనరులకు రైతులకు సకాలంలోను, సక్రమంగా అందడం లేదని సిపిఎం జిల్లా బి వీర శేఖర్ విమర్శించారు. శుక్రవారం నాడు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 22 నుంచి 28వ తేదీ వరకు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించిన సిపిఎం బృందాలు ఆయా




గ్రామాల్లో సమస్యలను సేకరించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎం అశోక్ అధ్యక్షతన స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో వీరశేఖర్ మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం ప్రకృతి నిరాధారణతో మండల ప్రజానీకానికి రైతన్నకి కన్నీళ్లే దిక్కయ్యాయని పాలకులు ఇప్పటికైనా కళ్లు తెరిచి మండలానికి ప్రతి ఎకరాకు సాగునీరు ఇచ్చే అవకాశ న్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గుండ్లకొండ దగ్గర స్లియిజ్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు కాలువను తీసుకోవడం ద్వారా మండలంలోని మరో 10 వేల ఎకరాలకు సాగునీరు, చెరువులకు నీళ్లు మళ్ళించవచ్చు అని ఆయన పేర్కొన్నారు మండలానికి 47 వేల ఎకరాల కు సాగునీరు రావాల్సి ఉండగా ఇప్పటివరకు ఆర కోరగా హంద్రీనీవా ప్రధాన కాలువ నుండి మోటార్ల ద్వారా డీజిల్ ఇంజన్ల ద్వారా సాగునీటిని రైతులు వాడుకుంటున్నారని ప్రభుత్వం ఏదైతే లక్ష్యం పెట్టుకున్నదో అది నెరవేరడం లేదని పేర్కొన్నారు అదేవిధంగా కాలువకు కప్పట్రాళ్ల ,పాలకుర్తి ,తెర్నేకల్, కరివేముల గ్రామాల మధ్య పెండింగ్ పనులు ఉంటున్నాయని వాటిని వెంటనే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు పంట కాలువల నిర్మాణం చేపట్టి రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను రెవెన్యూ అధికారులు పరిష్కరించడంలో విఫలమవుతున్నారని, రాజకీయ పలుకుబడి ఆర్థికంగా చేయి తడుపుతూనే పనులు తాసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్నాయని విమర్శించారు ఇది కేవలం సిపిఎం విమర్శనే కాకుండా మండల సర్వసభ్య సమావేశంలో మండల ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారని తెలిపారు.సాగునీటి అవసరాలపై రెవెన్యూ సమస్యల పైన అధికారులు స్పందించకుంటే సిపిఎం పార్టీ ఉద్యమాన్ని నిర్వహిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సూరి ఆయా గ్రామాల నాయకులు కెపి రాముడు ,నాగేష్ ,పాండు, నాగేంద్ర ,బలరాముడు, శేఖర్,అస్లాం భాష, గిడ్డయ్య, కౌలుట్ల ,పిరా ,శ్రీనివాసులు, వీరప్ప, సుధాకర్ ,రవీంద్ర, లోకయ్య, శాంతిరాజు నాగేంద్ర , ఐసా ,బండ్లయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకాసూర్యులు బరితెగింపు


# టీఎస్ఎండిసి పేరుతో నిలువు దోపిడీ..?

**లబోదిబోమంటున్న లారీ యజమానులు..?...పెదవి విప్పని స్థానిక అధికారులు,బినామీ కాంట్రాక్ట్ లదే హవా...!**

**పినపాక మార్చి 28 సూర్య న్యూస్.**

నియోజకవర్గం లో మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో గోదావరి నదిపై ఇసుక బకాసురుల ఆగడాలు బరితెగింపులు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇసుక ర్యాంపులకు ఉన్న అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే రద్దు చేసింది. ఈ ప్రాంతంలో ఉన్న ఇసుక కోరీలన్నీ మూతపడ్డాయి.మణుగూరు ప్రాంతంలో రోజువారి తాపీ మేస్త్రులకు కూడా ఇసుక దొరకని పరిస్థితి నెలకొని ఉంది. ఇది ఇలా ఉంటే అనుమతులు లేకపోయినా మణుగూరు మండలం సాంబయ్య గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఇసుక ర్యాంపు గత కొద్ది రోజుల నుంచి మూతపడింది. ఇసుక బకాసురులు బరితెగింపుకు ఇదే నిదర్శనంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకపోయినా సాంబయ్య గూడెం ఇసుక ర్యాంపును పాత బినామీ కాంట్రాక్టు లు, టీ ఎస్ ఎం డి సి అధికారులు కుమ్మక్కై అనధికారకంగా ఇసుక ర్యాంపును నిర్వహిస్తున్నారు. దీంతో గత కొన్ని రోజులుగా ఎటువంటి అనుమతులు లేకపోయినా జిల్లా భూగర్భ శాఖ అధికారులు బినామీ కాంట్రాక్టులు కుమ్మక్కై అనధికారికంగా ఇసుకను పెద్ద ఎత్తున తరలిస్తున్నట్లు తెలుస్తోంది . దీనిపై స్థానిక అధికారులకు తెలిసిన తమకు ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో అడ్డు అదుపు లేకుండా అధికారులు బినామీ కాంట్రాక్టర్లు పెద్ద ఎత్తున ఇసుకను తరలిస్తూ లారీ యజమానులను భారీగా నిలువు దోపిడీ చేస్తున్నారు. ఒక్కొక్క లారీకి ఇసుక సీనరేస్ పేరుతో 2000 రూపాయలు వసూలు చేస్తూ అక్రమంగా ఇసుకను హైదరాబాద్ ప్రాంతానికి తరలిస్తున్నారు. ఇంతకుముందు సాంబయ్య గూడెం కోరిలోనే పనిచేసిన పాత కాంట్రాక్టర్లు తెర వెనుక ఉండి బినామీ కాంట్రాక్టు ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్లు పెద్ద చర్చిని అంశంగా మారిపోయింది. ఇసుక బకాసురులకు స్థానిక అధికారుల నుంచి కూడా అండదండలు ఉండటంతో ప్రభుత్వ అనుమతులు లేకపోయినా సునయాసంగా కోట్ల రూపాయలు ఇసుకను అక్రమంగా పట్టణ ప్రాంతాలకు తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండి కొడుతున్నారు. స్థానిక





అధికారులు ఎవరూ కూడా వీళ్ళని కట్టడి చేసి ఆపడం లేదంటే ఇరు వర్గాల మధ్య భారీ ఎత్తులో లావాదేవీలు నడిచినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా గోదావరి నదిపై ఉన్న ఇసుక ర్యాంపులను క్లోజ్ చేసినట్లుగా కాగితాల ద్వారా ప్రభుత్వాన్ని నమ్మిస్తున్నారు. ఇక్కడ మాత్రం బినామీ కాంట్రాక్టర్ ద్వారా ఇసుక దోపిడీకి బరితెగింపుకి తిలోదికాళిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా గోదావరి నదిపై లక్షలు కోట్ల రూపాయలు ఖరీదు చేసే ఇసుక సూర్యులు బినామీలు దోసుకుంటుంటే అధికారులు అంతా ఏం చేస్తున్నట్లు అని ప్రజలు విమర్శిస్తున్నారు. బినామీ కాంట్రాక్టర్లు టిఎంసి ఆధ్వర్యంలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్నట్టుగా మీడియా వాళ్లను ప్రజాప్రతినిధులను తప్పుదోవ పట్టిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమార్గంలో తరలిస్తున్నారు. వచ్చే లారీలకు అధిక లోడులు చేస్తూ చెస్సులు పేరుతో లారీకి 2000 రూపాయలు వసూలు చేస్తూ, ఇదే ఇసుకను హైదరాబాదు లాంటి పట్టణ ప్రాంతాల్లో కోట్ల రూపాయలకు విక్రయిస్తూ ప్రభుత్వ ఆదానికి గండి కొడుతున్నారు. కాగా దమ్మక్కపేట ప్రాంతంలో గోదావరి నదిపై ఇసుక ర్యాంపుకు అనుమతులు ఉన్నాయి. కానీ అక్కడ పట్టా భూములు, ఫారెస్ట్ భూములు అడ్డుగా ఉండటంతో. సాంబయ్య గూడెం ప్రాంతంలో ఇసుక సూర్యులు బరితెగింపుకు పాల్పడుతున్నారు. సమాచారం తెలుసుకున్న స్థానిక అటవీశాఖ అధికారులు వెళ్లి ఇసుక కోరీలు పై దాడులు చేసి ఇసుక రవాణాను అడ్డుకున్నారు. బినామీ కాంట్రాక్టర్లు భూగర్భ మైనింగ్ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి వారితో అటవీశాఖ అధికారులకు ఫోన్ల ద్వారా సమాచారం అందించి సంతృప్తి పరచగా అధికారులు వెనక్కి తిరిగారు. భూగర్భ గనుల శాఖ ద్వారా ఇసుక బకాసురులు ప్రభుత్వానికి చెల్లించవలసిన సొమ్మును కూడా చెల్లించకుండా, స్థానిక అధికారుల సహాయంతో ఇసుకను పెద్ద ఎత్తులో అక్రమార్గంలో తరలిస్తున్నారు. ప్రభుత్వ లెక్కల్లో పినపాక నియోజకవర్గంలో గోదావరి నదిపై ఇసుక ర్యాంపులు మూతపడినట్లు అధికారులు నివేదికలు సమర్పించారు. కానీ వాస్తవంగా ఇసుక బకాసురులు అక్రమార్గంలో ప్రవేశించి కోట్ల రూపాయల విలువ చేసే ఇసుకను పట్టణ ప్రాంతాల్లో విక్రయిస్తూ జల్సాగా తిరుగుతున్నారు. ఇంత పెద్ద ఎత్తులో ఇసుకను అక్రమార్గంలో నడుస్తున్న భూగర్భ శాఖ అధికారులు నోరు మెదపడం లేదు. ఇదే ఇసుక బకాసురులు గత ప్రభుత్వ హయాంలో ఒక వెలుగు వెలిగిన కాంట్రాక్టర్లు, ఇప్పుడు తెర వెనుక నుంచి బినామీ కాంట్రాక్టర్లను రంగంలోకి దింపి కోట్ల రూపాయలను దండుకుంటున్నట్టుగా ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బినామీ కాంట్రాక్టర్లను నిరోధించి ఇసుక అక్రమ రవాణాను నిలుపుదల చేయాలని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో పేర్కొంటున్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు

# చట్టరీత్యా నేరం

**: డాక్టర్ అరుణ**

**గుంతకల్లు మార్చి 28 సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, పిపి యూనిట్



గుంతకల్లు మెడికల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ఆరోగ్య విద్యా బోధకుడు వేణుగోపాల్, హంపయ్య కాలని, 32 వ సచివాలయం నందు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై మరియు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ , మరియు హరిత మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, నిర్దేశిత వయసు లోపు పెళ్లిళు చేస్తే వాటిని బాల్య వివాహాలుగా పరిగణించి అలాంటి వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. బాల్య వివాహాలు, బాల్య వివాహ నిరోధక చట్టం, టీనేజీ గర్భం వలన జరిగే నష్టాలు, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం ( 1994) పట్ల విద్యార్థుల కు మరియు గర్భవతులకు అవగాహన కల్పించారు. టీనేజ్ గర్భం వలన రక్తహీనతకు గురి కావడమే కాకుండా. అధిక రక్త పీడనం, సంక్లిష్ట కాన్పుకు దారితీస్తుందని తెలిపారు దీనివల్ల మాత శిశు మరణాలు జరిగే అవకాశం ఉంటుందని సూచించారు. ఆరోగ్యవిధబాధకుడు వేణుగోపాల్ మాట్లాడుతూ ఆడ, మగ ఇద్దరు సమానమే అన్న భావన ప్రతి తల్లిదండ్రి కలిగి ఉండాలని గుర్తు చేశారు. గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకుంటే అలాంటి వారు శిక్షార్హులని, అలాంటివి చేసుకున్నా, ప్రోత్సహించినా శిక్షతోపాటు జరిమానా తప్పదని తెలియ చేశారు. చిన్న వయసులో వివాహం చేసుకోవడం వలన అనేక రకాలైన అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని గుర్తు చేశారు. ఆడపిల్లలు చదువుపై దృష్టి సారించాలని, దీంతో తల్లిదండ్రులు పెళ్లిళ్లు తొందరగా చేయాలనే ఆలోచన ఉండదని తెలిపారు. అవకాశం కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పద్మలత, ఏఎన్ఎం విజయలక్ష్మి , రియాజ్ మరియు సచివాలయం సెక్రటరీ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయమునకు...

# లక్ష రూపాయలు విరాళం



**ధర్మవరం మార్చి 28 సూర్య న్యూస్ :** పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మిస్తున్న శుభ సందర్భంగా 16వ వార్డ్ కౌన్సిలర్ కేతాలోకేష్ తనవంతుగా కుటుంబం తరఫున ఒక లక్ష రూపాయలు విరాళమును అయ్యప్ప స్వామి ఆలయ గురుస్వామి విజయ్ అందజేశారు. గురు స్వామి విజయ్ మాట్లాడుతూ ఇప్పటికే కౌన్సిలర్ అయ్యప్ప స్వామి వారి విగ్రహానికి పూత కార్యక్రమంలో వెండి బంగారం అందజేయడం జరిగిందని తెలిపారు. కౌన్సిలర్ ఉదార భక్తికి సందర్భంగా కౌన్సిలర్ కు గురుస్వామి కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం వారి పేరిటన పూజలు కూడా నిర్వహించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ తర్వాత కుటుంబం తరఫున దాతగా తాను ముందుకు రావడం, ఆర్థిక సహాయం అందించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# వెదురు తోటల పెంపకంపై శిక్షణలో–ఏపిఎం మల్లికార్జున

**రైల్వే కోడూరు మార్చి 28 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండలంను వెదురు తోటల పెంపకం కు అనుకూలంగా ఉంటుందని పైలెట్ ప్రాజెక్టు కింద ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగిందని ఏపీఎం మల్లికార్జున రాజు తెలిపారు. ఈ సంవత్సరంలో 350 మంది రైతులను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇండస్ట్రీ తన సంస్థతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఈ సంస్థ ద్వారా మొక్కల నాటడం నుండి అమ్మకం వరకు పూర్తి బాధ్యత తీసుకుంటుందని తెలిపారు.వెదురు సాగు చేయడం ద్వారా మహిళలకు స్థిరమైన జీవనోపాధి, మహిళా సాధికారత మరియు సుస్థిర భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు ఈ పైరేట్ ప్రాజెక్టుకి ఎంపిక చేసుకునేందుకు రైతు ఎస్ ఎస్ జి సభ్యులు ఉండాలి 18 నుండి 60 సంవత్సరాలు వయసు కలిగి ఉండాలి కనీసం 30 సెంట్లు భూమి కలిగి ఉండాలి సన్న కారు చిన్న కారు రైతులు అర్హులు పోడు భూములు, వృధా భూముల్లో తోటల పెంపకం అనుకూలం వెదురు తోట నాటే విధానం మట్టి నమూనాను సేకరించడం భూమిని చదును చేయడం1.5 అడుగులు పొడవు మరియు1.5 అడుగుల వెడల్పు తో గుంతలు తీయడం ఐదు కేజీల వర్మి కంపోస్ట్ ఎరువు వేయడం -15 అడుగుల దూరం తో మొక్కలు నాటి నీరు పెట్టడం రైతు పండించిన వెదురునిఇంటి నిర్మాణాలకు బొగ్గు ఉత్పత్తి గుజ్జు మరియు ఫైబర్ పరిశ్రమలకు వస్త్రాల తయారీకి




వంటగది నిర్మాణాలకు అలంకరణ వస్తువులు, మరియు ప్లైవుడ్, కలప మరియు బోర్డుల తయారీ కొరకు ఉపయోగించడం జరుగుతుందన్నారు మొక్కలు నాటిన నుండి నాలుగు సంవత్సరాల పాటు అంతర పంటలు సాగు చేసుకోవచ్చు ననీ ఐదవ సంవత్సరం నుండి మొక్కల ను కటింగ్ చేయవచ్చునున్నారు 30 సెంట్లు స్థలంలో 60 మొక్కలు నాటడం వల్ల దాని నుండి సుమారు 50 వేల రూపాయల వరకు ఆదాయం పొందవచ్చు అన్నారు అదేవిధంగా ప్రతి సంవత్సరం ఆదాయం పెరుగుతుంది వెదురు మొక్క 40 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు జీవిస్తుంది వెదురు రైతు ప్రతి సంవత్సరం విత్తనాలను ఎంపిక చేసుకోవాల్సినశ్రమపెట్టుబడితగ్గుతుందన్నారు.



రైతుల దగ్గర నుండి అంతర్జాతీయ కంపెనీలతో టై అప్ అయ్యి ఎఫ్ ఎస్ సి సర్టిఫికెట్ ఉన్న రైతులకు 20 శాతం రేటు అదనంగా ఇవ్వడం జరుగుతుందని ఈ వ్యాపార లావాదేవీలు అన్నీ కూడా ఇండస్ట్రీ సంస్థ వారు నిర్వహిస్తారని ఏపీఎం మల్లికార్జున రాజు తెలిపారు.ఈ కార్యక్రమానికి సంబంధించి శిక్షణ కార్యక్రమం కొరకు రైల్వే కోడూరు ఏపీఎం వసుంధర, మండల సీసీలు దామోదర్, గోవిందమ్మ, వెంకటసుబ్బమ్మ, హరిబాబు,అకౌంటెంట్ శివయ్య అలాగే వివోఏలు, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 29 మార్చి, 2025

# పీ హెచ్ సీ ఆకస్మిక తనిఖీ

**జగ్గయ్యపేట మార్చి28 సూర్య న్యూస్ :** పెనుగంచిప్రోలు గ్రామంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ (పీ హెచ్ సీ ) ను నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కే బాలకృష్ణ శు



క్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్, సిబ్బంది అందించే వైద్య సేవలు,మందులు మరియు సౌకర్యాలను పరిశీలించారు. పరిశరాలు పరిశుభ్రంగా ఉంచాలని, 108 వెహికల్ సిబ్బంది అందుబాటులో ఉండి త్వరగా స్పందించవలసినదిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ తోపాటుగా పెనుగంచిప్రోలు తహసీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ నేతల ఆధ్వర్యంలో...

# కుల వృత్తుల పనిముట్లు పంపిణీ

**గోరంట్ల మార్చి 28 సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి విశ్వకర్మ యువజన పథకం ద్వారా శుక్రవారం గోరంట బిజెపి నాయకుల ఆధ్వర్యంలో



కుల వృత్తుల పనిముట్లు పంపిణీ చేశారు. దాదాపు 18 కుల కుల వృత్తి వారికి చేయూతనివ్వడానికి వారు ఆర్థికంగా బలపడడానికి దోవద పడుతున్న పథకం విశ్వకర్మ యోజన వారికి పనిముట్లు మరియు ఆర్థిక చేయూతనివ్వడానికి బ్యాంకు రుణాలు కూడా మంజూరు చేయడం జరిగింది అందులో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ నాయకత్వంలో గోరంట్ల మండలంలోని మేదర కులస్తులకు చేతి వృత్తి ద్వారా పనిచేస్తున్న లబ్ధిదారులు మేదర వెంకటలక్ష్మి కి కేంద్ర ప్రభుత్వం పనిముట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు మేదర శ్రీనివాసులు, శంకర్ రెడ్డి, బజంత్రీ శంకర, వెంకటాచలం, బాలకృష్ణ, కాచర్ల హరీష్, షబ్బీర్, లక్ష్మీనరసు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు

# గడ్డివాము దగ్ధం

**రైతుకు 60 వేల మేర నష్టం**

**చిప్పగిరి మార్చి 28 సూర్య న్యూస్** మండల పరిధిలోని కుందనగుర్తి గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది. శుక్రవారం



నాగభూషణ్ రెడ్డి అనే రైతుకు సంబంధించిన గడ్డివాము మధ్యాహ్నం సమయంలో అనుకోకుండా పొగలు రావడంతో ప్రజలు వెళ్లి చూసేసరికి గడ్డివామంతా కాలి



బూడిదయ్యింది. వెంటనే ప్రజలు గుంతకల్ ఫైర్ కార్యాలయానికి ఫోన్ చేసి సమాచారం తెలిపారు. ఫైర్ ఇంజన్ వారు హుటాహుటిన కుందనగుర్తి గ్రామానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. పశువుల కోసం వేసుకున్న గడ్డి కాలిపోవడంతో రైతుకు దిక్కుతోచనిస్థితిలోఉండిపోయాడు.సంఘటనను తాసిల్దార్ ఇజాజు అహ్మద్, ఆర్ ఐ సునీత పరిశీలించారు. వివరాలన్నీ కూడా ప్రభుత్వానికి పంపించి సహాయం అందేలా చూస్తామని రైతుకు భరోసా ఇచ్చారు.

## బతుకు జీవనం కోసం వెళ్లి విగత జీవిగా

# తన సొంత ఊరికి రాక

**గ్యాస్ సిలిండర్ పేలి టిడిపి కార్యకర్త డెరంగుల కృష్ణ మృతి**

**తెలుగుదేశం పార్టీ అంటే అమితమైన ప్రేమ పిచ్చి కృష్ణకి**

**సహాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులు**

**తనకల్లు:** మండల కేంద్రంలోని స్థానిక ఇంద్రానగర్ లో నివాసం ఉండే దేరంగుల కృష్ణ(52) తిరుపతిలోని రూయ అస్పత్రిలో శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందారు.వివరాల్లోకి వెళితే-తన బాల్యం నుంచి కూడా తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటినుంచి ఆ పార్టీకి సానుభూతిపరునిగా నమ్మిన సిద్ధాంతాన్ని ఎప్పుడు దాటకుండా గ్రామంలో మెలుగుతూ వచ్చేవాడు, కొద్ది రోజులు మంచి చదువుకున్న కృష్ణ పార్ట్ టైం టీచర్ గా ఈతోడు స్కూలుకు మరియు ప్రైవేట్ ట్యూషన్ కూడా విద్యార్థులకు చెప్పి తన కాలం గడుపుకుంటూ పోయేవాడని, సౌమ్యుడు అందరివాడుగా ఆప్యాయంగా పలకరించే దేరంగుల కృష్ణ బతుకు జీవనం కోసం కుటుంబమంతా కూడా చిత్తూరు జిల్లాలోని అంగళ్లు బస్టాండ్ కూడలిలో చిన్న టీ కేప్ పెట్టుకుని రెండు సంవత్సరాల నుంచి అక్కడే ఉంటున్నారని వచ్చిన అరకురా సొమ్ముతో తన బిడ్డలను చదివించుకుంటూ సాఫీగా జీవనం సాగిస్తున్న సమయంలో గత వారం క్రిందట శనివారం రోజు ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి తీవ్ర గాయాలు అవ్వగా కుటుంబ సభ్యుల సహకారంతో తిరుపతిలోని రుయా ఆసుపత్రికి చేర్పించడం జరిగిందని, వారం తర్వాత శుక్రవారం నేడు చనిపోయినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ యాజమాని చనిపోవడంతో ఒక కూతురు కాత్యాయని, కొడుకు వైష్ణవ్ భార్య ఖాదర్బీ కుటుంబమంతా రోడ్డున పడడంతో కన్నీరు మున్నేరుతో నిలపిస్తుండడం చూసి బంధువులు ఒకంత భావోద్వేగానికి లోనైనట్లు సహచరులు తెలిపిన మాట.

## గ్రామీణప్రాంతాల్లోతాగునీటిసమస్యపరిష్కారానికి....

# ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించిన సిపిఎం కార్యకర్తలు

**దేవనకొండ మార్చి 28సూర్య న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్య పట్ల అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని పదేపదే అధికారుల దృష్టికి తెచ్చిన సమస్యకు పరిష్కారం నేర్చుకోవడం లేదని దానికి నిరసనగా ఎంపీడీవో కార్యాలయం ముందు సిపిఎం కార్యకర్తలు బైఠాయించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బి వీర శేఖర్ మండల కమిటీ సభ్యులు అశోక్ , సూరి లు మాట్లాడుతూ మండలంలోని బండగట్టు ,వెంకటాపురం, మాదాపురం, బుర్రకుంట, తెర్నేకల్ తదితర గ్రామాలలో తీవ్రంగా తాగునీటి సమస్య ఉందని సదరు సమస్యపై అధికారులు దృష్టికి పదేపదే తీసుకొచ్చిన ఫలితం కనబడడం లేదని తాగునీరు దొరకక ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని వారు పేర్కొన్నారు త్రాగునీటి సమస్య ఎక్కడ లేదని ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఖచ్చితంగా పరిష్కరిస్తామన్న కలెక్టర్ మాటలను కూడా మండల అధికారులు లెక్కచేయడం లేదని






గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు దొరకక ప్రజానీకం సుదూర ప్రాంతాలకు వెళ్లి బోర్ల దగ్గర బావుల దగ్గర కుంటల్లోనూ నీళు తెచ్చుకునే పరిస్థితి దాపురచిందని పేర్కొన్నారు తాగునీటి సమస్య పరిష్కారం పై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఆయా సచివాలయలను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు అదేవిధంగా గ్రామాల్లో గ్రామీణ ప్రాంతాల్లో లింకు రోడ్లు డ్రైనేజీ సిసి రోడ్లు సమస్యలు అన్ని గ్రామాల్లో కుప్పలు తేప్పలుగా ఉన్నాయని ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని వార విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీల నాయకులు కెపి రాముడు నాగేష్ అస్లాం భాష పాండు నాగేంద్ర ,హుస్సేన్ పీరా,బలరాముడు,కౌలుట్ల, గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రూఅవ్, సర్దుబాటు ఛార్జీలు

# రద్దు చేయాలి

**స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలి : మండల సి. పి. ఏం. పార్టీ**

**చిలమత్తూరు మార్చి 28 సూర్య న్యూస్:** ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే రెండుసార్లు విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,485 కోట్ల



భారం ప్రజలపై వేసింది. ఈ భారానికి గత ప్రభుత్వం కారణమని సాకులు చెబుతుంది. ప్రతిపక్షంలో వున్నప్పుడు సర్దుబాటు చార్జీలను తీవ్రంగా విమర్చించిన తెలుగుదేశం, జనసేన నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత అదే విధానాన్ని కొనసాగిస్తుంది. ప్రతి యూనిట్కు నెలకు రూ.1.46 నుండి రూ.1.65 అదనంగా చెల్లించాల్సి వస్తుంది. 2024-25 సంవత్సరానికి సంబంధించి మరోసారి సర్దుబాటు చార్జీల భారం వేయడానికి ప్రతిపాదనలు సిద్ధంగా వున్నట్లు వార్తలు వస్తున్నాయి.గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సారాల్లో వేల కోట్ల భారం వేయడమే కాకుండా కేంద్ర ప్రభుత్వ వినాశకర విద్యుత్ విధానాన్ని అమలు చేసింది. అందులో భాగంగా స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఆదాని కంపెనీ ప్రయోజనాల కోసం సెకి సంస్థతో చేసుకున్న ఒప్పందాలు రాష్ట్ర ప్రజలపై నిరంతరం విద్యుత్ భారాలు వేసే విధంగా వున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అదే విధానాలు మరింత వేగంగా అమలు చేస్తున్నారు. వీటిని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బలపురం వెంకటేష్, రామచంద్ర, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లును రైల్వేజోన్‌గా ఏర్పాటు చెయ్యాలి

**సికింద్రాబాద్ కానీ హుబ్లీ జోన్ లోకాని గుంతకల్లు డివిజన్ ని కలపాలి**

**వెనకబడిన రాయలసీమకు న్యాయం చెయ్యాలి**

**గుంతకల్లు రైల్వేజోన్ సాధన సమితి అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి**

**గుంతకల్లు మార్చి 28 సూర్య న్యూస్ :** గుంతకల్లు డివిజన్ ని రైల్వేజోన్ చెయ్యాలని గుంతకల్లు పట్టణంలో రైల్వేజోన్ సాధనసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో



అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేసాడు. వెనకబడిన రాయలసీమ లో రైల్వేజోన్ ఏర్పాటు వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది అన్నారు. విభజనచట్టం ప్రకారం రాయలసీమ కి దక్కాల్సినవి కూటమి ప్రభుత్వం ఇవ్వకుండా ద్రోహం చేస్తున్నాయి అన్నారు.గుంతకల్లు నుండి హైదరాబాద్ ,విజయవాడ, తిరుపతి, బెంగళూరుకు మరిన్ని పాసెంజర్ రైళ్లు వేయాలన్నారు. అలానే ప్రతి రైల్లో ఎనిమిది జనరల్ బోగీలను ఏర్పాటు చేయాలన్నారు.ఒకప్పుడు గుంతకల్లు డివిజన్ లో భాగం అయిన హుబ్లీ డివిజన్ నుండి జోన్ స్థాయికి వచ్చింది కానీ గుంతకల్లు డివిజన్ మాత్రం రోజు రోజుకి కుదించుకుపోతుంది అన్నారు.బెంగళూరుకు వచ్చిన జోన్ ని కర్ణాటక వాసులు వెనకబడిన హుబ్లీ కి ఇచ్చారు.అలానే ఆంధ్రప్రదేశ్ లో అత్యంత వెనకబడిన గుంతకల్లు కి కాకుండా విశాఖపట్నం జోన్ చేస్తాం అనడం రాయలసీమ అభివృద్ధి ని అడ్డుకోవడమే అన్నారు.ఇప్పటికే టీడీపీ ప్రభుత్వం కర్నూల్ కి వచ్చిన హైకోర్టు న్యాయ కార్యాలయాలను తరలించడం రాయలసీమ అభివృద్ధి కి తీరని ద్రోహం అన్నారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు రైల్వేజోన్ సాధన సమితి ఉపాధ్యక్షుడు కాశీ రావు, సలహాదారుడు గురుశంకర్, కార్యదర్శులు జ్ఞానేశ్వర్ రెడ్డి, సీతారాంరెడ్డి ,వేమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ పూట పంచాయితీ సిబ్బంది

# పస్తులు ఉండాల్సిందేనా.. !

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్**

**వేంపల్లి మార్చి 28సూర్య న్యూస్:** జిల్లాలోనే మేజర్ పంచాయితీ ఐన వేంపల్లి గ్రామ పంచాయితీ లో గత నాలుగు నెలలుగా 90మంది సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడం




దారుణమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, అన్నారు.గురువారం వేంపల్లి లో అయన మాట్లాడుతూ ఈనెల 7వ తారీఖున వేంపల్లి పంచాయితీ ఈఓ సుబ్బారెడ్డి సస్పెండ్ కావడంతో ఇక్కడ ఇరవై నెలలుగా ఎలాంటి పని చేయని జూనియర్ అసిస్టెంట్ జంగిటి హరికృష్ణ బిల్ కలెక్టర్ల వద్ద ఉన్న రికార్డులు స్వాదీనం చేసుకోవడంతో ప్రజల వద్ద పన్నులు వసూలు చేసే వారు లేకపోవడంతో పాటు సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని అన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని పారిశుధ్య సిబ్బంది కోడి కూయకముందే నిద్రలేచి పట్టణంలోని చెత్తా చెదారం ,మురుగును శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాన్ని ప్రతి నిత్యం కాపాడే కార్మికులకు ఉగాది పండుగ ముందర జీతాలు ఇవ్వకపోవడం అన్యాయమని చెప్పారు. గతంలో గ్రామ పంచాయితీ లో కోట్ల రూపాయల మేర అవినీతి జరిగిందనే ఆరోపణలు,విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఇక్కడికి ఏ అధికారి రావడం లేని కారణంగా పారిశుధ్య కార్మికుల పాలిట శాపంగా మారిందని అన్నారు. కావున జిల్లా పంచాయితీ అధికారులు స్పందించి వేంపల్లి గ్రామ పంచాయితీ సిబ్బంది పై మానవత్వంతో కనికరం చూపి జీతాలిచ్చి ఉగాది పండుగ జరుపుకునేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు లక్ష్మిరెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు మొయిల్ల ఈశ్వర్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర, నాగ ప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు కంతూరి వెంకటేష్, జనసేన నాయకులు శోక్కం మల్లికార్జున, రౌతు నాగేంద్ర, దేవా, పసుపులేటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# బోయకొండలో రాహుకాల అభిషేకం

**అన్నదానానికి విశేష స్పందన**

**చౌడేపల్లి మార్చి28 సూర్య న్యూస్** ప్రముఖ పుణ్యక్షేత్రంబోయకొండ గంగమ్మ దేవస్థానం లో శుక్రవారం లోకసుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయ పద్ధతిలో



నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేదపండితుల వేదమంత్రాలతో అమ్మవారికి ప్రత్యేకలంకరణ చేసి, విశిష్టాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భక్తులు ,ఆలయ కార్యనిర్వాహణాధికారి, ఉపకమీషనర్ జే.ఏకాంబరం,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.అమ్మవారి ఆశిస్సులకోసం వచ్చే భక్తులకు ప్రతి శుక్రవారం అన్నదానం చేయడం ఆనవాయితీ గా వస్తుంది.ప్రతి వారము అమ్మవారి చే కోర్కెలు తీర్చబడిన భక్తులు దేవస్థానం ఆద్వర్యం లో అన్నదానం నిర్వహిస్తున్నారని,ఎవరైనా భక్తులు అన్నదానం చేయదలచిన వారు,విరాలాళ్ళు ఇవ్వదలచిన వాళ్ళు పరిపాలనా భవణం లో సంప్రదించవచ్చునని,ఇచ్చిన విరాలాళ్ళు కు తగిన రసీదును పొందాలని ఉప కమీషనర్ మరియు ఈ ఓ ఏకాంబరం తెలియజేశారు.

# అగ్నికి ఆహుతైన పంట నష్టపరిహారాన్ని రైతులకు వెంటనే అందించాలి

**: సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ**

**జగ్గయ్యపేట మార్చి28 సూర్య న్యూస్** పట్టణ సమీపంలోని తిరుమలగిరి రోడ్డులో సాయి తిరుమల కోల్డ్ స్టోరేజీలో 400 మంది రైతులకు సంబంధించిన 40 వేల టిక్కీల పంట అగ్నికి ఆహుతైందని తక్షణమే ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని సిపిఎంఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని సాయి తిరుమల కోల్డ్ స్టోరేజీని సిపిఎం నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజ్ లో అగ్ని ప్రమాదం జరిగి 5 రోజులు అవుతున్న ఇటు ప్రభుత్వం గాని యాజమాన్యం గాని స్పందించకపోవడం దారుణం అన్నారు. ముందుగానే యాజమాన్యం రైతుల పేరుతో 6.60 కోట్ల రూపాయలు బ్యాంకు లోన్ తీసుకోవడం, అగ్ని ప్రమాదం జరగటానికి ముందు కొంత సరుకులు తీసి తరలించడం పలు అనుమానాలకు దారితీస్తుంది అన్నారు. జిల్లా అధికారులు, జిల్లా కలెక్టర్ వచ్చి అగ్ని ప్రమాదానికి గురైన



కోల్డ్ స్టోరేజీని సందర్శించి నష్టపోయిన రైతులకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత వారి పైన ఉందని, ఈ కోల్డ్ స్టోరేజ్ లో పంటను నిల్వ ఉంచిన రైతులు సన్న, చిన్నకారు, రైతులు, కౌలు రైతులు ధర లేక పండిన పంటను కోల్డ్ స్టోరేజీలో దాచుకున్నారని అటువంటి పంట అగ్నికి ఆహుతవటం రైతులకు కన్నీటిని మిగిల్చిందన్నారు. రైతులను ప్రభుత్వం, యాజమాన్యం పట్టించుకునే పరిస్థితిలో లేదని నష్టపోయిన రైతులకు 1 క్వింటా మిర్చికి 20వేల రూపాయలు అందించాలని లేనిపక్షంలో సిపిఎం రైతుల పక్షాన నిలిచి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్య వర్గ సభ్యులు ఎన్ సి హెచ్ శ్రీనివాస్, మండల, పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి,నాయకులు కోటా కృష్ణ, దంతాల నరేంద్ర, కె లింగారావు, కోట రవికుమార్, షేక్ గౌస్ మియా, షేక్ మేరా సాహెబ్, రావెళ్ళ శేషు,వివి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.